**విలేకరులు కావలెను**

కర్నూలు నుండి వెలువడుతున్న 'విజయ సారథి' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం ఉన్న విలేకరులు కావలెను.. తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలు మరియు అన్ని మండల కేంద్రాలలో స్థానిక సమస్యలపై పోరాడేందుకు ఆసక్తి ఉన్న రిపోర్టర్లు వెంటనే సంప్రదించండి.. సెల్ నెం: 97003 70499

సీనియర్ జర్నలిస్ట్. ఎడిటర్ : పి.వెంకటేశ్వర్లు



# విజయ సారథి

RNI / APTEL/2015/64956

తెలుగు దినపత్రిక



**టీవీ రిపోర్టర్లు కావలెను**

A.P VISION TV

రెండు తెలుగు రాష్ట్రాలలో సంచలనం సృష్టిస్తున్న విజన్ టీవీలో రిపోర్టర్లు & వీడియో గ్రాఫర్లు, కెమెరామెన్లు కావలెను. ఆసక్తి ఉన్న వారు వెంటనే సం॥ సెల్ నెం: 97003 70499


యండి. పి.వెంకటేశ్వర్లు



చీఫ్ఎడిటర్ : పేరపోగు వెంకటేశ్వర్లు | శనివారం 29-03-2025 | సంపుటి : 11 | సంచిక : 72 | పేజీలు : 8 | వెల : రూ 3-00


కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప, చిత్తూరు, తిరుపతి, ప్రకాశం, గుంటూరు, నెల్లూరు, విజయవాడ, విజయనగరం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి,శ్రీకాకుళం, కాకినాడ, విశాఖపట్నం, హైదరాబాద్.


# భవిష్యత్ అంతా భారతీయులదే



చెన్నై, మార్చి 28: ప్రపంచమంతా భారత్‌వైపు చూస్తోందని.. ఇకపై భవిష్యత్ అంతా భారతీయులదే అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు (అఓ ) అన్నారు. ఐఐటీ మద్రాస్‌లో ఆలిండియా రీసెర్చ్ స్కాలర్స్ సమ్మిట్‌లో (ంశ్రీశ్రీ ఎనిటతిజీ ఖీవబవజీతీఇ‌ష్ట్ర ూఇ‌ష్ట్రనీశ్రీజీతీబ ూబీఎఎతిబి) సీఎం మాట్లాడుతూ.. ఐఐటీ మద్రాస్ అనేక అంశాల్లో దేశంలోనే నెంబర్‌వన్ అని అన్నారు. ఐఐటీ మద్రాస్ ఆన్‌లైన్ కోర్సులు అందిస్తోందని.. ఐఐటీ మద్రాస్ స్టార్టప్ అగ్నికల్ మంచి విజయాలు అందుకుందని చెప్పారు. ఇక్కడి స్టార్టప్‌లు 80 శాతం విజయవంతం అవుతున్నాయన్నారు. ఐఐటీ మద్రాస్‌లో దాదాపు 40 శాతం మంది తెలుగు విద్యార్థులే ఉన్నారని అన్నారు.ఆ సంస్కరణలు ఎంపిక కాదు.. తప్పనిసరిఐఐటీల స్థాపన దేశ విద్యారంగంలో గొప్ప అడుగు అని చెప్పుకొచ్చారు. ఆర్థిక సంస్కరణలు దేశ ఆర్థిక ముఖచిత్రాన్ని సమూలంగా మార్చేశాయన్నారు. 1991 ఆర్థిక సంస్కరణలు ఎంపిక కాదు.. తప్పనిసరి అని అన్నారు. రాజకీయ సంస్కరణలతో సోవియట్ రష్యా అనేక దేశాలుగా విడిపోయిందన్నారు. అదే సమయంలో చైనా ఆర్థిక సంస్కరణలు ప్రారంభించిందని తెలిపారు. ఆర్థిక సంస్కరణల తర్వాత చైనా ప్రపంచంలోనే రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందని వెల్లడించారు. భారత్ కూడా ఆర్థిక సంస్కరణల తర్వాత అభివృద్ధి బాట పట్టిందని తెలిపారు. బ్రిటిష్ వారు దేశం నుంచి అంతా తీసుకెళ్లారని.. ఒక్క ఇంగ్లీష్ భాషను మనకు వదిలేశారన్నారు. 1990లలో కమ్యూనికేషన్ రంగం బీఎస్ఎన్ఎల్, వీఎస్ఎన్ఎల్ గుత్తాధిపత్యంగా ఉండేదన్నారు. సంస్కరణల తర్వాత కమ్యూనికేషన్ల రంగంలో ప్రైవేటు సంస్థలు వచ్చాయన్నారు. కమ్యూనికేషన్ల రంగంలో ప్రైవేట్ సంస్థల రాక ఓ గేమ్ ఛేంజర్ అని సీఎం తెలిపారు.త్వరలోనే అగ్రస్థానానికి భారత్'బిల్‌గేట్స్‌ను మొదట నేను కలుస్తానని అడిగినప్పుడు రాజకీయ నేతలతో నాకు సంబంధం లేదని ఆయన అన్నారు. నేను ఆయన్ను ఒప్పించి అపాయింట్‌మెంట్ తీసుకున్నా. బిల్‌గేట్స్‌తో నేను 45 నిమిషాలు మాట్లాడా. హైదరాబాద్‌లో మైక్రోసాఫ్ట్‌ను నెలకొల్పాలని కోరా. ఇప్పుడు అదే మైక్రోసాఫ్ట్ సీఈవోగా తెలుగు వ్యక్తి సత్య నాదెళ్ల ఉన్నారు' అని తెలిపారు. కొంతకాలంగా భారత్ వృద్ధిరేటు ప్రపంచంలోనే అత్యధికంగా ఉంటోందన్నారు. 2014లో భారత్ పదో ఆర్థిక వ్యవస్థగా ఉంటే.. ఇప్పుడు ఐదో స్థానానికి చేరిందన్నారు. మనమంతా కృషిచేస్తే త్వరలోనే ప్రపంచంలోనే భారత్ అగ్రస్థానానికి చేరుకుంటుందని వెల్లడించారు.ఆ సమస్యే లేదుభారత్‌కు ఉన్న వరం జనాభా అని.. డెమోగ్రాఫిక్ డివిడెండ్ అని అన్నారు. చాలా దేశాలు జనాభా తగ్గుదల సమస్య ఎదుర్కొంటున్నాయన్నారు. భారత్‌కు మరో 40 ఏళ్ల వరకూ జనాభా సమస్యే లేదన్నారు. అమెరికాలో అత్యధిక తలసరి ఆదాయం అమెరికన్ ఇండియన్లదే అని చెప్పారు. అమెరికాలో ఖరీదైన ప్రాంతాల్లోకి వెళ్లి తెలుగు, తమిళంలో పిలిస్తే చాలా మంది పోగవుతారని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## బిగ్ బ్రేకింగ్.. ఏపీలో నామినేటెడ్ పదవుల జాతర



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నామినేటెడ్ పదవుల జాతర మొదలైంది. 47 మార్కెట్ కమిటీలకు సంబంధించి తెలుగు దేశం పార్టీ శుక్రవారం ఛైర్మన్లను ప్రకటించింది. 47 మార్కెట్ కమిటీలకు గానూ.. సభ్యులతో కలిపి 705 నామినేటెడ్ పదవులు భర్తీ చేయనుంది. ఇక, అభ్యర్థుల ఎంపికకు ప్రజాభిప్రాయ సేకరణ సైతం చేయనుంది. ప్రకటించిన 47 ఏఎంసీ ఛైర్మెన్ల పదవుల్లో 37 టిడిపి, 8 జనసేన, 2 బీజేపీ నాయకులకు దక్కాయి. టీడీపీ త్వరలోనే మిగిలిన మార్కెట్ కమిటీల ఛైర్మెన్లను ప్రకటించనుంది.టీడీపీ గత ఏడాది సెప్టెంబరులో నామినేటెడ్ పోస్టుల భర్తీకి శ్రీకారం చుట్టింది. మహానాడు కంతా అన్ని పదవులు భర్తీ చేయాలని తెలుగు దేశం పార్టీ అధిష్టానం భావిస్తోంది. ఈ క్రమంలో టీడీపీ నుంచి పెద్ద సంఖ్యలో ఆశావాహులు ప్రయత్నాలు మొదలుపెట్టారు. ఏకంగా 60 వేలకు పైగా దరఖాస్తులు వచ్చాయి. తొలి జాబితాలో 20 కార్పొరేషన్ల చైర్మన్లతోపాటు మొత్తం 99 మందికి అవకాశం కల్పించారు. రెండో జాబితాలో మొత్తం 59 మందికి అవకాశం కల్పించారు.

## అమెరికాలో పర్యటించనున్న రాహుల్



న్యూఢిల్లీ: కాంగ్రెస్ సీనియర్ నేత, లోక్‌సభ విపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఏప్రిల్ 19 నుంచి అమెరికా లో పర్యటించనున్నట్టు తెలుస్తోంది. తన పర్యటనలో భాగంగా బ్రౌన్ యూనివర్శిటీని ఆయన సందర్శిస్తారు. బోస్టన్‌లో ప్రవాస భారతీయులతోనూ భేటీ అవుతారు. రాహుల్ ఎన్ని రోజులు పర్యటిస్తారనే దానిపై పార్టీ నుంచి ఇంకా ఎలాంటి ప్రకటన లేదు.రాహుల్ గాంధీ ఇంతకుముందు 2024 సెప్టెంబర్‌లో అమెరికాలో పర్యటించారు. తన పర్యటనలలో భాగంగా డల్లాస్‌కు వెళ్లి టెక్సాస్ యూనివర్శిటీ విద్యార్థులు, టీచర్లతో భేటీ జరిపారు. ప్రవాస భారతీయలను ఉద్దేశించి కూడా మాట్లాడారు. డల్లాస్ నుంచి వాషింగ్టన్ డీసీ వెళ్లారు. అక్కడి జార్జిటౌన్ యూనివర్శిటీలో విద్యార్థులు, ఫ్యాకల్టీతో సమావేశమయ్యాయి. లోక్‌సభలో ప్రతిపక్షగా నేతగా బాధ్యతలు చేపట్టిన తర్వాత అమెరికాలో తొలిసారి ఆయన ఈ పర్యటన జరిపారు. తన పర్యటనలో భారతదేశంలోని రిజర్వేషన్లు, మత స్వేచ్ఛ, సిక్కులను ఉద్దేశిస్తూ చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. విదేశాల్లో భారత్ పరువును రాహుల్ మంటగలుపుతున్నారని బీజేపీ తీవ్ర విమర్శలు చేసింది.

## భారత్‌లోనూ భూప్రకంపనలు..

### భయంతో జనాల పరుగులు



న్యూఢిల్లీ: ప్రకృతి విలయాలు మిగిల్చే విషాదం అంతా ఇంతా కాదు. వీటి కారణంగా సొంత వాళ్లను కోల్పోయి రోడ్డున పడ్డ వారెందరో. ప్రాణ నష్టంతో పాటు భారీ స్థాయిలో ఆస్తి, ధన నష్టం కూడా వాటిల్లుతుంది. అందుకే భూకంపాలు, సునామీలు లాంటి ప్రకృతి విలయాల మాట ఎత్తితే సాధారణ ప్రజలతో పాటు ప్రభుత్వాలు కూడా భయపడతాయి. ఇప్పుడు ఒకేసారి ఐదారు దేశాల ప్రజల్ని భూకంపాలు వణికేలా చేస్తున్నాయి. భారత్‌తో పాటు మయన్మార్, థాయ్‌లాండ్, చైనా లాంటి దేశాల్లో వరుస భూకంపాలు భయపెడుతున్నాయి. మన దేశంలో మేఘాలయ, ఇంఫాల్‌లో ఒక్కసారిగా భూప్రకంపనలు రావడంతో జనాలు భయంతో రోడ్ల మీదకు పరుగులు తీశారు.తొలుత మయన్మార్‌లో భూకంపం సంభవించింది. నిమిషాల వ్యవధిలో రెండుసార్లు భూమి కంపించడంతో వందల సంఖ్యలో భవనాలు కూలిపోయాయి. వాటి కింద వేలాది మంది చిక్కుకున్నారని సమాచారం. మండేల్‌లోని చారిత్రక అవా బ్రిడ్జి నేలమట్టమైంది. ఒక భవనంలోనైతే 43 మంది వరకు గల్లంతు అయినట్లు తెలుస్తోంది. ఆ తర్వాత థాయ్‌లాండ్‌లో భూప్రకంపనలు మొదలయ్యాయి. దీంతో బ్యాంకాక్‌లోని భవనాలను ఖాళీ చేయిస్తున్నారు అధికారులు. అక్కడి ప్రధాని ఎమర్జెన్సీ ప్రకటించారు. రైల్వేతో పాటు విమాన సర్వీసులను వెంటనే నిలిపివేశారు. ఈ భూప్రకంపనల ఎఫెక్ట్ కాస్తా ఇండియాకు పాకింది. మన దేశంలోని మణిపూర్, మేఘాలయలో భూమి కంపించడంతో వేలాది మంది ప్రజలు రోడ్ల మీదకు పరుగులు పెట్టారు. కోల్‌కతా, ఢిల్లీలోనూ భూమి కంపించింది. మేఘాలయలో భూకంప తీవ్రత 4.0గా నమోదైంది.

## భవిష్యత్తు అంతా భారతీయులదే

### ఐఐటీ మద్రాస్‌లో ఆలిండియా రీసెర్చ్ స్కాలర్స్ సమ్మిట్‌లో సీఎం చంద్రబాబు

అమరావతి, మార్చి28(ఆర్ఎన్ఎ): భవిష్యత్ అంతా భారతీయులదే అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ఐఐటీ మద్రాస్‌లో ఆలిండియా రీసెర్చ్ స్కాలర్స్ సమ్మిట్‌లో సీఎం మాట్లాడుతూ.. ఐఐటీ మద్రాస్ అనేక అంశాల్లో దేశంలోనే నెంబర్‌వన్ అని అన్నారు. ఐఐటీ మద్రాస్ ఆన్‌లైన్ కోర్సులు అందిస్తోందని.. ఐఐటీ మద్రాస్ స్టార్టప్ అగ్నికల్ మంచి విజయాలు అందుకుందని చెప్పారు. ఇక్కడి స్టార్టప్‌లు 80 శాతం విజయవంతం అవుతున్నాయన్నారు. ఐఐటీ మద్రాస్‌లో దాదాపు 40 శాతం మంది తెలుగు విద్యార్థులే ఉన్నారని అన్నారు. ఐఐటీల స్థాపన దేశ విద్యారంగంలో గొప్ప అడుగు అని చెప్పుకొచ్చారు. ఆర్థిక సంస్కరణలు దేశ ఆర్థిక ముఖచిత్రాన్ని సమూలంగా మార్చేశాయన్నారు. 1991 ఆర్థిక సంస్కరణలు ఎంపిక కాదు.. తప్పనిసరి అని అన్నారు. రాజకీయ సంస్కరణలతో సోవియట్ రష్యా అనేక దేశాలుగా విడిపోయిందన్నారు. అదే సమయంలో చైనా ఆర్థిక సంస్కరణలు ప్రారంభించిందని తెలిపారు. ఆర్థిక సంస్కరణల తర్వాత చైనా ప్రపంచంలోనే రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందని వెల్లడించారు. భారత్ కూడా ఆర్థిక సంస్కరణల తర్వాత అభివృద్ధి బాట పట్టిందని తెలిపారు. బ్రిటిష్ వారు దేశం నుంచి అంతా తీసుకెళ్లారని.. ఒక్క ఇంగ్లీష్ భాషను మనకు వదిలేశారన్నారు. 1990లలో కమ్యూనికేషన్ రంగం బీఎస్ఎన్ఎల్, వీఎస్ఎన్ఎల్ గుత్తాధిపత్యంగా ఉండేదన్నారు. సంస్కరణల తర్వాత కమ్యూనికేషన్ల రంగంలో ప్రైవేటు సంస్థలు వచ్చాయన్నారు. కమ్యూనికేషన్ల రంగంలో ప్రైవేట్ సంస్థల రాక ఓ గేమ్ ఛేంజర్ అని సీఎం తెలిపారు. బిల్‌గేట్స్‌ను మొదట నేను కలుస్తానని అడిగినప్పుడు రాజకీయ నేతలతో నాకు సంబంధం లేదని ఆయన అన్నారు. నేను ఆయన్ను ఒప్పించి అపాయింట్‌మెంట్ తీసుకున్నా. బిల్‌గేట్స్‌తో నేను 45 నిమిషాలు మాట్లాడా. హైదరాబాద్‌లో మైక్రోసాఫ్ట్‌ను నెలకొల్పాలని కోరా. ఇప్పుడు అదే మైక్రో సాఫ్ట్ సీఈవోగా తెలుగు వ్యక్తి సత్య నాదెళ్ల ఉన్నారు' అని తెలిపారు.

## థాయ్‌లాండ్, శ్రీలంకలో మోదీ పర్యటన ఖరారు



న్యూఢిల్లీ: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ థాయ్‌లాండ్ , శ్రీలంక పర్యటన షెడ్యూల్ ఖరారైంది. ఏప్రిల్ 3 నుంచి 6 తేదీ వరకూ ఆయన పర్యటను ఉంటుందని విదేశాంగ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. థాయ్‌లాండ్ ప్రధానమంత్రి పేటోంగ్టార్న్ ఆహ్వానం మేరకు థాయ్‌లాండ్ వెళ్తున్న మోదీ.. ఏప్రిల్ 3,4 తేదీల్లో బ్యాంకాక్‌లో జరిగే 'బే ఆఫ్ బెంగాల్ ఇనీషిటేయటివ్ ఫర్ మల్టీ సెక్టోరల్ టెక్నికల్ అండ్ ఎకనామిక్ కోఆపరేషన్' సదస్సులో పాల్గొంటారు. కొత్తగా ప్రకటించిన “మహాసాగర్ పాలసీ” కింద ప్రాంతీయ సహకారాన్ని పెంపొందించాలనే భారత్ విజన్‌కు అనుగుణంగా పీఎం పర్యటన సాగనుంది.ప్రధాన మంత్రి థాయ్‌లాండ్‌లో పర్యటించనుండటం ఇది మూడోసారని కేంద్ర విదేశాంగ శాఖ (ఎంఈఏ) తెలిపింది. థాయ్‌లాండ్, శ్రీలంకలో ప్రధాని పర్యటించనుండటం, 6వ బిమ్‌స్టెక్ సదస్సులో పాల్గొనడం ద్వారా ఫస్ట్ నైబర్‌హుడ్ పాలసీ, యాక్ట్ ఈస్ట్ పాలసీ, మహాసాగర్ విజన్, ఇండో–పసిఫిక్ విజన్‌లపై భారత్‌కు ఉన్న కమిట్‌మెంట్‌ను చాటుతుందని పేర్కొంది.బిమ్‌స్టెక్ కూటమిలో ఇండియాతో పాటు శ్రీలంక, థాయ్‌లాండ్, బంగ్లాదేశ్, మయన్మార్, నేపాల్, భూటాన్ దేశాలు ఉన్నాయి.2018లో ఖాట్మండులో 4వ బిమ్‌స్టెక్ సదస్సు తర్వాత బిమ్‌స్టెక్ నేతలంతా ముఖాముఖి కలుసుకోనుండటం ఇదే మొదటిసారి. 5వ బిమ్‌స్టెక్ సమావేశం కొలంబోలో మార్చి 22న వర్చువల్ తరహాలో జరిగింది. ఈసారి జరిగే సమావేశంలో ప్రాంతీయ సహకారం, భాగస్వామ్యం బలోపేతం, భద్రత, వాణిజ్యం, పెట్టుబడులు, ఆహారం, నైపుణ్యాభివృద్ధి వంటి అంశాలపై దేశాధినేతలు చర్చించన్నరు.

## వేసవి ఎండలతో తాగునీటి సరఫరాపై దృష్టి

### అధికారులతో సమీక్షించిన మంత్రి నారాయణ

అమరావతి,మార్చి28: ఎండలు దంచికొడుతున్నాయి.. రికార్డుస్థాయిలో గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి.. దీంతో, సమ్మర్ యాక్షన్ ప్లాన్ పై ఫోకస్ పెట్టింది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం.. మరోవైపు.. మున్సిపాలిటీల్లో సమ్మర్ యాక్షన్ ప్లాన్ పై మంత్రి నారాయణ దృష్టిసారించారు.. తాగు నీటి ఎద్దడి రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులతో మంత్రి నారాయణ సమీక్ష సమావేశం నిర్వహించారు..వేసవిని దృష్టిలో పెట్టుకొని తాగునీటి ఎద్దడి లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి నారాయణ సూచించారు.. తాగు నీరు సరఫరాలో ఇబ్బందులు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని ఆదేశాలు జారీ చేశారు.. మున్సిపల్ శాఖ ఉన్నతాధికారులు, అన్ని మున్సిపాలిటీల కమిషనర్లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.. మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్, డైరెక్టర్ సంపత్ కుమార్, ఇంజినీర్ ఇన్ చీఫ్ మరియన్న తదితరులు పాల్గొన్నారు.. వారంలో మూడు సార్లు డ్రింకింగ్ వాటర్ సరఫరాపై సమీక్ష చేస్తానని వెల్లడించారు మంత్రి నారాయణ.. శివారు ప్రాంతాలకు కూడా అవసరమైన మేర డ్రింకింగ్ వాటర్ స్లపై చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు.. పారిశుధ్యం పైనా ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.. చెత్త పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు తొలగించాలని ఉన్నతాధికారులను ఆదేశించారు మంత్రి నారాయణ..



# సంపాదకీయం

శనివారం 29-03-2025

## కశ్మీర్ కనుమరుగేనా

భారతదేశానికి తలమానికగా ఉన్న కశ్మీర్ త్వరలోనే కనుమరుగు అవుతుందా..? అక్కడి వాతావరణం చూస్తుంటే అలాగే అనిపిస్తోంది. కశ్మీర్ కింద భూమి అపాయం అంచులో కొట్టుమిట్టాడుతోంది. కాలం గడుస్తున్న కొద్దీ.. కశ్మీర్‌లో పరిస్థితులు ఏవీ కలిసిరావడం లేదు. రాజకీయం, పర్యావరణం.. ఏదీ కశ్మీర్‌ను కాపాడే కండీషన్‌లో లేవు. ఒకవైపు అభివృద్ధి పేరుతో పర్యావరణం పాడైపోతుంటే.. మరోవైపు, భూమిపై పెరుగుతున్న వాతావరణ మార్పు కశ్మీర్ ఊపిరిని స్లోగా మింగేస్తుంది. వెరసి, చల్లని ప్రదేశం కాస్తా సెగలు కక్కుతోంది. కశ్మీర్‌ని చూడని వాళు ఎవరైనా ఉంటే.. త్వరగా వెళ్లి చూసేయండి. ఎందుకంటే, ఇంకొన్ని సంవత్సరాల్లో కశ్మీర్ ఇప్పుడు అనుకుంటున్నంత అద్భుతంగా ఉండకపోవచ్చు. అందమైన మంచు అంతా కరిగిపోయి.. మనం రెగ్యులర్‌గా చూసే కొండలా రాళ్ల రప్పలు మట్టితోనే కనిపించొచ్చు. ఇంకా లేదంటే.. అసలు కొండలన్నీ కూలిపోయి, అల్లకల్లోలంగా మారొచ్చు. పచ్చని భూమి, రహదారులు, వంతెనలన్నీ కుంగిపోయి భారీ గోతులే మిగలొచ్చు. విపరీతమైన భూకంపాలు, దారుణమైన ఉప్పెనలతో కశ్మీర్ కళ తప్పి పోవచ్చుఅవును.. వినడానికి చాలా కష్టంగా ఉన్నా.. జమ్మూ కశ్మీర్ భూమి కింద పెద్ద అపాయం దాగుంది. స్లో పాయిజన్‌లా అది ఆ ప్రాంతంలో భూమి బలాన్ని నీరుగారుస్తుంది. ఫలితంగా.. ఇంకొన్ని సంవత్సరాల్లో జమ్మూ కశ్మీర్, లడఖ్‌లో భూమి ద్రవంగా మారి, కుంగిపోయే ప్రమాదం ఉంది. కశ్మీర్ హిమాలయాల్లో శాశ్వతంగా పరుచుకున్న మంచు ప్రస్తుతం సాధారణం కంటే అత్యంత ఎక్కువగా కరగడం మొదలయ్యింది. ఇది ఒక ప్రత్యేకమైన పర్యావరణ ముప్పుగా మారుతుందని ఇటీవలి అధ్యయనాలు హెచ్చరిస్తున్నాయి.అందంగా పరుచుకున్న ఈ శాశ్వత మంచు కరిగిపోవడం వల్ల.. పర్వత ప్రాంతంలోని 193 కిలో మీటర్ల మేర ఉన్న రోడ్లు.. 2 వేల 415 గృహాలు.. 903 ఆల్పైన్ సరస్సులు.. 8 జలవిద్యుత్ ప్రాజెక్టులకు ముప్పు పొంచి ఉందని ఒక కొత్త అధ్యయనంలో పరిశోధకులు కనుక్కున్నారు. జమ్మూ కశ్మీర్ రాష్ట్రంలోని భూమి కింద కనీసం రెండు సంవత్సరాలుగా నిరంతరం ఘనీభవించిన నేల, అవక్షేపాలు, రాతి మొదలైన వాటితో ఏర్పడిన పెర్మాఫ్రాస్ట్ ఉంది. మంచు గడ్డలా ఘనీభవించిన ఈ భూమిపైన శాశ్వతంగా మంచు కప్పబడి ఉంటుంది. ఈ మంచులో ఎక్కువ భాగం అనేక సహస్రాబ్దాలుగా అలాగే ఉంది.అయితే, ఈ అధ్యయనంలో భాగంగా.. 2002 నుండి 2023 వరకు ఉపరితల ఉష్ణోగ్రతల ఎలా ఉన్నాయో తెలుసుకోడానికి ఉపగ్రహ డేటాను విశ్లేషించగా ఈ విషయం వెల్లడయ్యింది. 21 సంవత్సరాల కాలంలో ప్రతి సంవత్సరానికి 56కి పైగా చిత్రాలను పరిశీలించారు పరిశోధకులు. మొత్తం 11 వందల 76 భూ ఉపరితల ఉష్ణోగ్రత చిత్రాల డేటాసెట్ ద్వారా ఒక అంచనాకు వచ్చారు. ఈ డేటా మోడిస్ అని పిలిచే టెర్రా, ఆక్వా ఉపగ్రహాలపై ఉన్న నాసా సెన్సార్ నుండి సేకరించింది. అయితే, ఈ చిత్రాల్లో ప్రతి పిక్సెల్ 1 చదరపు కిలో మీటర్ల వైశాల్యాన్ని చూపిస్తుంది. ఈ ప్రకారం.. జమ్మూ కశ్మీర్, లడఖ్ ప్రాంతాల్లోని సుమారు 222,236 పిక్సెల్‌లను విశ్లేషించారు.సాధారణంగా చెట్లు ఎక్కువగా ఉండటం వల్ల సూర్య కిరణాలు శాశ్వత మంచుపై పడి, దాన్ని కరిగించకుండా రక్షిస్తాయి. అలాగే, భూకంపాల వంటి సహజ ప్రక్రియలను నియంత్రిస్తాయి. అయితే, అభివృద్ధి పేరుతో భారీగా ఆనకట్టల నిర్మాణం, రోడ్లు వేయడం, కొండలను తొలుస్తూ టన్నెల్స్ నిర్మించడం, ఈ ప్రాంతంలో భారీగా పెరిగిన పర్యాటకం.. ముఖ్యంగా, 370 రద్దు తర్వాత పెరిగిన రియల్ ఎస్టేట్.. వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధి ద్వారా పశ్చిమ హిమాలయాలు ప్రమాదంలో పడినట్లు తెలుస్తోంది. కశ్మీర్ నేలపై ఒత్తిడి పెరుగుతున్న కొద్దీ ఆ ప్రాంతంలోని శాశ్వత మంచు స్థిరత్వం ప్రశ్నార్థకంగా మారిందని అధ్యయనాలు చెబుతున్నాయి.ఇక, సిక్కింలోని దక్షిణ లోనాక్ సరస్సు, అక్టోబర్ 2023లో ఇలాంటి పరిస్థితులలోనే భారీ నాన్-ట్రివియల్ గ్లేషియల్ లేక్ అవుట్‌బర్స్ట్ ఫ్లడ్‌ని ఎదుర్కొంది. సరస్సు చుట్టూ శాశ్వత మంచుతో నిండిన పదార్థంతో కూడిన మొరైన్‌లు ఉన్నాయి. కాలక్రమేణా, ఉష్ణోగ్రత హెచ్చుతగ్గులు క్షీణించిన ఈ శాశ్వత మంచు వల్ల కొండవాలు పూర్తిగా కూలిపోయింది. ఇలా శాశ్వత మంచు క్షీణత వల్ల భూగర్భ జలాలు, నది నీటి లభ్యత కూడా ప్రతికూల ప్రభావాలకు లోనయ్యే అవకాశం ఉంది. ఇక, రాతి హిమానీనదాల రూపంలో శాశ్వత మంచు, నది ప్రవాహానికి దోహదం చేస్తుంది.కొన్ని ప్రాంతాల్లో అయితే, దాని క్షీణత నదుల మూల ప్రవాహాన్ని కూడా ప్రభావితం చేస్తుంది. అయితే, భారతదేశంలో ఈ ప్రభావాలను ఖచ్చితంగా గుర్తించడానికి సమగ్ర అధ్యయనాలు ఇప్పటి వరకూ జరగలేదు. కాబట్టి, ఈ విషయంపై ఖచ్చితమైన ప్రకటనలు ఇప్పుడప్పుడే చేయలేమన్నది పరిశోధకుల అభిప్రాయం. అయితే, ఒక్కటి మాత్రం స్పష్టంగా కనిపిస్తోంది. శాశ్వత మంచుకు వస్తున్న ఈ నష్టం వల్ల కశ్మీర్, లడఖ్ ప్రాంతాల్లో నిర్మిస్తున్న మౌలిక సదుపాయాలకు కూడా ప్రమాదం పొంచి ఉందని తెలుస్తోంది.ఈ శాశ్వత మంచును పరిరక్షించడం కోసం ఇప్పటికే ప్లాన్ చేసిన రోడ్లను ఆపకపోయినప్పటికీ.. భవిష్యత్‌లో ప్లాన్ చేసే నిర్మాణాలను శాశ్వత మంచు ఉన్న ప్రదేశాల్లో నిర్మించకపోవడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. స్థిరమైన నిర్మాణాలు చేపట్టకపోవడం మంచిదని అంటున్నారు. ఇక, జలవిద్యుత్ విద్యుత్ ప్రాజెక్టుల వంటి భారీ ప్రాజెక్టులకు పర్యావరణ ప్రభావాలు ఎలా ఉంటాయనే అంచనాలు వేస్తున్నప్పటికీ.. అవి నాన్-ట్రివియల్ గ్లేషియల్ లేక్ అవుట్‌బర్స్ట్ ఫ్లడ్‌కి, ఇతర క్రయోస్ఫిరిక్ ప్రమాదాలను తెస్తాయా లేదా అనేది కూడా పరిశీలించాలనే సూచనలు ఉన్నాయి. ఎందుకంటే, గతంలో జరిగిన పెద్ద విపత్తుల తర్వాతే ఈ శాశ్వత మంచు సంబంధిత ప్రమాదాల గురించి అవగాహన పెరిగింది.

# ట్రంప్ మరో సంచలన నిర్ణయం



న్యూఢిల్లీ, మార్చి 28,అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన 2.0 పాలనలో దూకుడు ప్రదర్శిస్తున్నారు. సంచలన నిర్ణయాలతో అమెరికన్లను, ప్రపంచ దేశాలను భయపెడుతున్నారు. ఇప్పటికే చైనా, కెనడా, మెక్సికోపై సుంకాలు పెంచారు. ఏప్రిల్ 2 నుంచి ప్రపంచ దేశాలన్నింటిపై సుంకాలు విధిస్తామన్నారు. ఇప్పుడు దిగుమతి కార్లపైనా సుంకాలు విధించాలని నిర్ణయించారు.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి సంచలన నిర్ణయం తీసుకున్నారు. విదేశాల్లో తయారై యూఎస్‌లోకి దిగుమతయ్యే అన్ని కార్లపై 25 శాతం సుంకం విధిస్తున్నట్లు బుధవారం వైట్‌హౌస్‌లో ప్రకటించారు. ఈ నిర్ణయం ఏప్రిల్ 2 నుంచి అమల్లోకి రానుంది. 'అమెరికాలో తయారుకాని కార్లపై 25% సుంకం విధిస్తున్నాం. ఇది శాశ్వత చర్య. ఇక్కడ తయారయ్యే వాహనాలపై మాత్రం సుంకాలు ఉండవు. ఈ నిర్ణయం మా ఆర్థిక వృద్ధిని పెంచి, ఇప్పటివరకూ చూడని అభివృద్ధిని సాధిస్తుంది' అని ట్రంప్ వెల్లడించారు. ఈ ప్రకటనలో చైనాపై ప్రత్యేక దృష్టి సారించారు. చైనా నుంచి దిగుమతయ్యే వస్తువులపై తొలుత 10 శాతం సుంకం విధించిన ట్రంప్, ఆ తర్వాత దాన్ని 20 శాతానికి పెంచారు. ఇప్పుడు చైనాకు ఓ ఆసక్తికర ఆఫర్ ప్రకటించారు. ప్రముఖ షార్ట్ వీడియో యాప్ టిక్‌టాక్‌ను విక్రయిస్తే, సుంకాలను తగ్గించే అవకాశం ఉందని, అవసరమైతే ఒప్పంద గడువును కూడా పొడిగిస్తామని విలేకరులతో చెప్పారు.టిక్‌టాక్‌పై అమెరికా ఇటీవల నిషేధం విధించిన సంగతి తెలిసిందే. యూఎస్ నిబంధనలకు కట్టుబడనందుకు జనవరి గూగుల్, ఆపిల్ ప్లే స్టోర్ల నుంచి ఈ యాప్‌ను తొలగించాయి. అయితే, ట్రంప్ నిషేధ అమలును వాయిదా వేయడంతో టిక్‌టాక్ మళ్లీ యాప్ స్టోర్లలో అందుబాటులోకి వచ్చింది. అమెరికాలో దీనికి 170 మిలియన్ల మంది వినియోగదారులు ఉన్నారు. టిక్‌టాక్ కొనుగోలు గురించి ఎలాన్ మస్క్ పేరు వార్తల్లో వచ్చినా, ఆయన దాన్ని తోసిపుచ్చారు.ట్రంప్ ఇటీవల 'సావరిన్ వెల్త్ ఫండ్' సృష్టించాలని ట్రెజరీ, వాణిజ్య విభాగాలను ఆదేశించారు. ఈ ఫండ్‌తో టిక్‌టాక్‌ను కొనుగోలు చేసే అవకాశం ఉందని సూచించారు. ఈ నిర్ణయాలు అమెరికా ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు, వాణిజ్య విధానంలో ట్రంప్ దూకుడును చాటుతున్నాయి.

# రైజింగ్ లో రియల్ రంగం

హైదరాబాద్, మార్చి 28, హైదరాబాద్ లో రియల్ ఎస్టేట్ దారుణంగా పడిపోయిందన్నది కేవలం ప్రచారం మాత్రమే. ధరలు ఏ మాత్రం తగ్గలేదు. కొనుగోళ్లు కొంత వరకూ తగ్గి ఉండవచ్చేమో కానీ, ఇతర నగరాలకంటే హైదరాబాద్ లోస్థిరపడాలనుకునే వారి సంఖ్య ఈరోజుకు కూడా ఎక్కువగా కనపడుతుంది. ఎందుకంటే అవుటర్ రింగ్ రోడ్డు దగ్గర, రీజనల్ రింగ్ రోడ్డు ప్రాంతంలోనూ భూముల ధరలు ఏమాత్రం తగ్గడం లేదన్నారు. ఇందుకు ఒకఉదాహరణ చెప్పాలంటే తెల్లాపూర్ లో చదరపు గజం ధర ఎనభై వేల రూపాయలు పలుకుతుంది. నిజానికి రియల్ ఎస్టేట్ రంగం ఏ మాత్రం పడిపోయినా భూముల ధరలు పెరగవు.కనీసం స్థిరంగానైనా కొనసాగేవని రియల్ ఎస్టేట్ వ్యాపారులే చెబుతున్నారు.అయితే అంతర్జాతీయంగా జరుగుతున్న పరిణామాల ప్రభావం కొంత రియల్ ఎస్టేట్ పై పడిందని కొందరు అంగీకరిస్తున్నారు. అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ ఎన్నికయిన తర్వాత ఆయన తీసుకుంటున్న నిర్ణయాలు భారతీయ కుటుంబాలపై ఎక్కువగా ప్రభావం చూపాయి. దీంతో కొంత కొనుగోళ్లు ఈ ఏడాది జనవరి నెల నుంచి కొంత తగ్గింది వాస్తవమే అయినా పూర్తిగా పడిపోయాయన్నది అవాస్తవమని, కేవలం బీఆర్ఎస్ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారు తప్పించి ఇంకా ధరలు భవిష్యత్ లో పెరుగుతున్నాయని తెలిపారు. ఇక ఫ్యూచర్ సిటీ సమీపంలోనూ ఇటీవల భూముల ధరలకు రెక్కలు వచ్చాయని, అక్కడ ఎకరం పొలం ధర యాభై లక్షల రూపాయల నుంచి కోటి రూపాయల వరకూ పలుకుతుందని తెలిపారు. ఇతర రాష్ట్రాల రాజధానుల కల్లా హైదరాబాద్ నగరంలో రియల్ ఎస్టేట్ రంగం నిత్యం రైజింగ్ లోనే ఉందని రియల్ ఎస్టేట్ రంగ నిపుణులు చెబుతున్నారు. బెంగళూరు నగరంలో కనీసం యాభై లక్షలకు డబుల్ బెడ్ రూం కొనలేని పరిస్థితి ఉందని, అక్కడి ట్రాఫిక్ తో పాటు తాగునీటి ఇబ్బందులు, భూగర్భజలాలు ఎండిపోవడం, వర్షాకాలంలో మునిగిపోవడం వంటివి హైదరాబాద్ లో లేని కారణంగా ఎక్కువ మంది స్థిరాస్థిపై పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నారు. అదే సమయంలో చెన్నై లాంటి నగరంలోని వాతావరణం కూడా సహకరించకపోవడంతో ఇప్పటికీ రియల్ ధరలు ఏమాత్రం తగ్గలేదని బిజినెస్ నిపుణులు చెబుతున్నారు. ఎప్పటికప్పుడు కొత్త వెంచర్లు పుట్టుకొస్తుండటమే ఇందుకు ఉదాహరణ అని అంటున్నారు. ఈ రెండు నగరాలు పరిధికి మించి విస్తరించడం కూడా హైదరాబాద్ లో కొనుగోళ్లు పెరగడానికి కారణంగా చెబుతున్నారు. అయితే హైడ్రా వచ్చిన తొలినాళ్లలో కొంత రియల్ ఎస్టేట్ రంగం దెబ్బతిన్న మాట వాస్తవమే అయినప్పటికీ ఇప్పుడు అన్నీ సరిచూసుకుని, న్యాయవాదులతో సరి చూపించుకుని కొనుగోలు చేసేవారి సంఖ్య ఎక్కువగా కనపడుతుందని తెలిపారు. మరోవైపు ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి భూముల విలువ పెరుగుతుందని మంత్రి చెప్పిన తర్వాత గత రెండు రోజుల నుంచి రిజిస్ట్రేషన్ల సంఖ్య కూడా ఎక్కువగా కనిపిస్తుందని తెలిపారు. గతంలో ఎన్ఆర్ఐలు కొంత ఇక్కడ ఆస్తులు కొనుగోలు చేసేందుకు వెనుకంజ వేసినా తర్వాత తిరిగి గత రెండు నెలల నుంచి పుంజుకోవడంతో రియల్ ఎస్టేట్ రంగం మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లితుందని, అయితే అన్ని సదుపాయలను, న్యాయపరంగా చిక్కులు ఏమీ లేవని తెలుసుకున్న తర్వాత మాత్రమే కొనుగోలు చేస్తున్నందున కొంత ఆలస్యమవుతుందని రియల్ రంగ నిపుణులు అంటున్నారు.9 ప్లాట్ల వేలం రద్దుహైదరాబాద్ కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు వేలం వేసిన ప్లాట్ల వ్యవహారం మళ్లీ మొదటికి వచ్చింది. ప్లాట్లు వేలంలో సొంతం చేసుకున్న కొందరు డబ్బులు కట్టకపోవడంతో వేలం రద్దు చేయాలని హౌసింగ్ బోర్డు తాజాగా డిసైడ్ అయింది. గతేడాది డిసెంబరులో కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు పరిధిలో మిగిలిన ప్లాట్లను వేలం వేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. మొత్తం 72 ప్లాట్లను వేలం వేయాలని అనుకున్నారు. కానీ కొన్ని కారణాల వల్ల 44 ప్లాట్లకు మాత్రమే వేలం వేశారు.

వాటిలో కేవలం 19 ప్లాట్లు మాత్రవేమే అమ్ముడుపోయాయి.పశ్చిమ జోన్‌లో మె?త్తం 12 ప్లాట్లు అమ్ముడుపోగా.. వాటిలో 9 ప్లాట్ల వేలం రద్దు చేయాలని అధికారులు తాజాగా నిర్ణయించారు. రూల్స్ ప్రకారం.. వేలంలో ప్లాటు దక్కించుకున్న వారు అయిదు రోజుల్లో 25 శాతం డబ్బు చెల్లించాల్సి ఉంటుంది. మిగిలిన డబ్బు రిజిస్ట్రేషన్ సమయంలో చెల్లించాలి. కానీ ముగ్గురు మాత్రమే పూర్తి డబ్బును చెల్లించారు. మిగిలిన వారు కొంత డబ్బు కట్టి వేలంలో పాల్గొన్నారు. ప్రస్తుతం వేలంపై తెలంగాణ హైకోర్టులో కేసు నడుస్తోంది. కోర్టు తీర్పు వచ్చాక రిజిస్ట్రేషన్ చేయాలని అధికారులు అనుకుంటున్నారు. వేలం జరిగి రెండు నెలలు అయినా.. 9 మంది 25 శాతం కూడా డబ్బు కట్టలేదు. అందుకే ఆ ప్లాట్ల వేలం రద్దు చేయాలని తాజాగా నిర్ణయించారు. డబ్బులు చెల్లించిన వారికి నోటీసులు పంపిస్తున్నట్లు అధికారులు తెలిపారు.నోటీసులు జారీ చేసే ప్రక్రియ మొదలుపెట్టినట్లు తెలిపారు.ప్లాట్ల వేలంపై వివాదం.. అయితే, హౌసింగ్ బోర్డు ప్లాట్ల వేలంపై వివాదాలు నెలకొన్నాయి. గతేడాది వేలంపాట జరగ్గా.. ఫేజ్-15 నివాసితులు వ్యతిరేకించారు. వారు ప్లాట్ల వేలాన్ని నిలిపివేయాలని తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. వేలం వేసిన భూమిలో కొంత భాగాన్ని రోడ్డు విస్తరణ కోసం కేటాయించారని.. నిబంధనలను ఉల్లంఘించి ప్లాట్లను విక్రయిస్తున్నారని పిటిషనర్లు హైకోర్టును ఆశ్రయించారు. మొదట 80 నుండి 100 అడుగులకు రహదారిని విస్తరించాలని అనుకున్నా ప్రతిపాదిత రహదారిలోని 10 అడుగులను అమ్మకానికి పెట్టారని పేర్కొన్నారు. దీనిపై ప్రస్తుతం హైకోర్టులో కేసు నడుస్తోంది. ఈ కేసు పూర్తయిన తర్వాత ప్లాట్లు దక్కించుకున్నవారికి రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేస్తామని ప్రభుత్వం చెబుతోంది.

# కరీంనగర్ లో వింత దొంగ

## రెండు బీరు బాటిళ్లు చోరీ

కరీంనగర్, మార్చి 28, దొంగలు రోజు రోజుకు తెలివి మీరిపోతున్నారు. చోరీలు చాలా జాగ్రత్తగా, తెలివిగా చేస్తున్నారు. దొంతతనాలు చేసేందుకు పక్కాగా ప్లాన్లు వేసుకోవటం చూస్తుంటే ఓరి మీద తెలివి పాడుగానూ అనిపిస్తుంటుంది. చేసేది.తప్పుడు పని కాబట్టి బయటికి అనరు కానీ.. కొన్ని చోరీలు చేసే విధానం, అమలు చేసే ప్లాన్లు, దొరకకుండా ఉండేందుకు తీసుకునే జాగ్రత్తలు చూస్తుంటే.. చాలా మందికి 'అబ్బ ఏం తెలివిరా నాయనా' అనిపిస్తుంటుంది.మరీ అలా అనిపించేది కాకపోయినా.. ఈ దొంగలు కూడా సావు తెలివితేటలే వాడారు ఈ చోరీలో కూడా. మరి వాళ్ల తెలివి తేటలు ఏంటో తెలియాలంటే కరీంనగర్ జిల్లాలో జరిగి వైన్ షాప్ దొంగతనం గురించి తెలుసుకోవాల్సిందే.కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం మొలంగూర్ క్రాస్ వద్ద దుర్గా వైన్స్‌లో దొంగతనం జరిగింది. ఎప్పటిలాగే ఉదయం సమయంలో దుకాణం తెరవగానే.. పైకప్పుగా వేసిన రేకులకు కత్తిరించి ఉండటం చూసి.. యజమాని షాక్ అయ్యాడు. చుట్టూ చూశాడు. దొంగతనం జరిగిందని గమనించాడు. దీంతో.. వెంటనే పోలీసులకు ఫోన్ చేసి.. అసలు విషయం చెప్పాడు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు..వైన్స్‌కు చేరుకున్నారు. చోరీ జరిగిన విధానాన్ని.. ఎంత సరుకు పోయిందన్న విషయాలు పరిశీలించారు. యజమాని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. దర్యాప్తు చేపట్టారు.దర్యాప్తులో భాగంగా..దొంగలు ఎలా చోరీ చేశారు.. ఏమేం ఎత్తుకుపోయారు.. అసలు వాళ్లు ఎవరూ.. అన్న విషయాలు తెలుసుకునేందుకు విచారణ మొదలు పెట్టారు. ఈ క్రమంలోనే.. వైన్స్‌లో ఉన్న సీసీ కెమెరాల్లో రికార్డయిన దృశ్యాలు పరిశీలించే ప్రయత్నం చేశారు. కానీ.. దొరకకుండా ఉండేందుకు ఆ దొంగలు చేసిన పనికి పోలీసులు కూడా అవాక్కయ్యారు. ఎలాగూ.. ఈ మధ్య ఏ నేరం జరిగినా.. నిఘా నేత్రాలు నిమిషాల్లోనే నిందితులను పట్టిస్తున్నాయి. ఈ విషయాన్ని ముందుగానే గుర్తించిన దొంగలు.. మొదట ఆ నిఘా నేత్రాల మీదే ఫోకస్ చేశారు.వైన్స్ షాపులో ఉన్న సీసీ కెమెరాలను ధ్వంసం చేశారు. ధ్వంసం చేస్తే.. వాళ్ల చోరీ దృశ్యాలు మాత్రమే రికార్డవవు.. కానీ ధ్వంసానికి ముందు వరకు రికార్డ్ చేస్తాయి కదా. ఈ లాజిక్‌ను కూడా పసిగట్టిన చోరులు.. కావాల్సిన మందుబాటిళ్లు, కౌంటర్‌లోని డబ్బుతో పాటు సీసీ కెమెరా ఫుటేజీ బాక్సులను కూడా ఎత్తుకెళ్లారు.అంతేకాదు.. పోతూ పోతూ ఇన్వర్టర్‌ను కూడా పూర్తిగా ధ్వంసం చేశారు. అయితే.. ఇంతా చేసిన దొంగలు ఎత్తుకెళ్లింది మాత్రం కేవలం రెండు బీర్ బాటిళ్లే కావడం అందరినీ ఆశ్చర్యపోయేలా చేసింది

# అమెరికా, భారత్ మధ్య చర్చలు

న్యూఢిల్లీ, మార్చి 28,అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన పరస్పర సుంకాలు ఏప్రిల్ 2 నుంచి అమల్లోకి రానున్న నేపథ్యంలో, భారత్?అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందంపై చర్చలు బుధవారం దిల్లీలో ప్రారంభమయ్యాయి. ఈ చర్చల్లో అమెరికా ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. భారత్‌ను చైనా, కెనడా, మెక్సికోలతో పోల్చి చూడబోమని యూఎస్ స్పష్టం చేసింది. ఈ దేశాలతో కరెన్సీ అవకతవకలు, అక్రమ వలసలు, భద్రతా సమస్యలు ఉన్నప్పటికీ, భారత్‌తో కేవలం సుంకాల సమస్య మాత్రమే ఉందని పేర్కొంది. ఈ సమస్యను ఇరు దేశాలు సామరస్యపూర్వకంగా పరిష్కరించుకోవాలని భావిస్తున్నాయి. ఈ చర్చల కోసం వాషింగ్టన్‌వాణిజ్య అధికారి బ్రెండన్ లించ్ తన బృందంతో భారత్‌కు చేరుకున్నారు. శుక్రవారం నాటికి ఇరు దేశాలు ఒక ఒప్పందానికి చేరుకునే అవకాశం ఉంది. ఈ ఒప్పందం రెండు దేశాలకు సంతృప్తికరంగా ఉంటుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఇదే సమయంలో, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఏప్రిల్‌లో వాషింగ్టన్‌కు పర్యటించనున్నారు. ఈ పర్యటనలో సుంకాలు, వాణిజ్యం, ఆర్థిక సంబంధాల బలోపేతంపై చర్చలు జరగనున్నాయి.ట్రంప్ రెండోసారి అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి, మిత్ర దేశాలు, శత్రు దేశాలతో సంబంధం లేకుండా సుంకాలు విధిస్తున్నారు. భారత్ తమ వస్తువులపై భారీ సుంకాలు విధిస్తోందని ఆరోపిస్తూ, ఏప్రిల్(ంజూతీతిశ్రీ) నుంచి ప్రతీకార సుంకాలు అమలు చేయనున్నట్లు ప్రకటించారు. ఈ నేపథ్యంలో కేంద్ర వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్ఇటీవల అమెరికా పర్యటనలో యూఎస్ వాణిజ్య ప్రతినిధులతో చర్చలు జరిపారు. సుంకాల తగ్గింపు, ద్వైపాక్షిక వాణిజ్యాన్ని మెరుగుపరచడంపై దృష్టి సారించారుప్రధాని నరేంద్ర మోదీ ఇటీవలి అమెరికా పర్యటనలో ట్రంప్‌తో దౌత్య, వాణిజ్య, రక్షణ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ట్రంప్, సుంకాల విషయంలో ఎవరికీ మినహాయింపు లేదని, భారత్ అమెరికా దిగుమతులపై అధిక పన్నులు విధిస్తోందని, ఇకపై తాము కూడా అదే విధంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు. ఈ చర్చలు ఇరు దేశాల మధ్య వాణిజ్య సంబంధాలను మరింత బలోపేతం చేసే దిశగా అడుగులు వేస్తున్నాయి.

# ఇఫ్తార్ విందుల ద్వారా స్నేహభావం పెంపొందుతుంది

**సిమెంట్ ఫ్యాక్టరీ అధ్యక్షుడు బయ్యపు మనోహర్ రెడ్డి**

కమాన్ పూర్ ప్రజా ఇఫ్తార్ విందులు ద్వారా స్నేహ పూర్వక వాతావరణం పెంపొందిస్తాయని లోక కళ్యాణ అర్థమే ఉపవాస దీక్షలు ముస్లిం సోదరులు చేపడతారని బసంత నగర్ సిమెంట్ ఫ్యాక్టరీ పర్మినెంట్ కార్మికుల అధ్యక్షుడు కన్నాల సింగల్ విండో చైర్మన్ బయ్యపు మనోహర్ రెడ్డి అన్నారు. శుక్రవారం పాలకుర్తి మండల పాలకుర్తి మండలం కన్నాల గ్రామంలో ముస్లిం సోదరులకు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొని ముస్లిం సోదరులతో ఉపవాస దీక్షలో ఉన్న వారితో పలు రకాల పండ్లు డ్రై ఫ్రూట్స్ వారికి అందించారు . అనంతరం మనోహర్ రెడ్డి మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందులు సోదర భావాన్ని పెంపొందించడంతో పాటు మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయని పవిత్ర రంజాన్ పండుగ మాసంలో ముస్లిం మైనార్టీ లకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం బహు పుణ్య కార్యక్రమం అన్నారు. అన్ని కులాలు మతాలు సమానమే నన్న భావాన్ని పెంపొందించేందుకు ఇఫ్తార్ విందులు దోహదపడతాయని, పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం మైనార్టీలు ఉపవాసం ఉండి తమ యొక్క దైవాన్ని భక్తిశ్రద్ధలతో మసీదులలో ప్రార్థనలు చేసి ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అల్లాను వేడుకుంటారని స్పష్టం చేశారు. సర్వమత సారాంశం ఒక్కటేనన్న భావాన్ని ప్రజల్లో కల్పించాలని కోరారు. ముస్లిం మైనార్టీలకు తమ వంతు సహాయ సహకారాలు ఉంటాయని సూచించారు. ఈ కార్యక్రమంలో మల్లారెడ్డి ఖాలీ ఖ్ మజీద్ కమిటీ అధ్యక్షుడు సమీర్, మాజీ ఎంపిటిసి అతిక్ ఫయాజ్ డిష్ ఖ దీర్ చాంద్ పాషా యువ నాయకుల తో పాటు ముస్లిం మైనార్టీలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# హైదరాబాద్ లో హైబ్రిడ్ మోడల్ రోడ్ల విధానం.

హైదరాబాద్, మార్చి 28, రాష్ట్రంలో రోడ్లను అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం ఒక కొత్త ప్రణాళికను సిద్ధం చేసింది. అదే హైబ్రిడ్ మోడల్ రోడ్ల విధానం. ప్రభుత్వ, ప్రైవేట్ పెట్టుబడులను కలిపే ఈ మోడల్.. వనరుల వినియోగాన్ని ఆప్టిమైజ్ చేస్తూ ప్రాజెక్టు సామర్థ్యాన్ని పెంచుతుంది. ఊంఓ ఫ్రేమ్‌వర్క్ కింద.. రాష్ట్ర ప్రభుత్వం మొత్తం ప్రాజెక్టు వ్యయంలో 40 శాతం భరిస్తుంది. మిగిలిన 60 శాతంప్రైవేట్ డెవలపర్లు నిధులు సమకూరుస్తారు. దీనిలో మొత్తం 12 వేల కిలోమీటర్ల రోడ్లను మూడు దశల్లో అభివృద్ధి చేయనున్నారు. మొదటి దశలో 4,600 కిలోమీటర్ల రోడ్లను అభివృద్ధి చేయడానికి అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. దీని కోసం ఒక ప్రత్యేకమైన యాప్‌ను ఉపయోగిస్తున్నారు.ఈ యాప్ ద్వారా రోడ్ల సమాచారాన్ని సేకరించి.. అభివృద్ధి పనులను ప్రారంభిస్తారు. వాహనదారులకు భారం లేకుండా, టోల్ ట్యాక్స్ లేకుండా రోడ్లను అభివృద్ధి చేయనున్నట్లు ప్రభుత్వం తెలిపింది.రోడ్లు, భవనాల శాఖ ఆధ్వర్యంలో ఈ పనులు జరగనున్నాయి. మొత్తం 12 వేల కిలోమీటర్ల మేర రోడ్లను అభివృద్ధి చేస్తారు. మొదటి దశలో 4,600 కిలోమీటర్లు, రెండో దశలో 4,600 కిలోమీటర్లు.. మూడో దశలో 2,800 కిలోమీటర్ల రోడ్లను అభివృద్ధి చేస్తారు.మొదటి దశలో చేపట్టే రోడ్లను గుర్తించడానికి అధికారులు ఒక యాప్‌ను ఉపయోగిస్తున్నారు. దీని ద్వారా రోడ్డు పొడవు, వెడల్పు, కల్వర్టులు, వంతెనలు,వాహనాల రాకపోకల సామర్థ్యం వంటి వివరాలను నమోదు చేస్తారు. ఈ సమాచారం ఆధారంగా ఏ రోడ్లను అభివృద్ధి చేయాలో నిర్ణయిస్తారు.మండల కేంద్రం నుంచి జిల్లా కేంద్రం వరకు రెండు వరుసల రహదారిని ఏర్పాటు చేస్తారు. దీని ద్వారా మిస్సింగ్ లింక్ కనెక్టివిటీని అందిస్తారు. ఇక్కడ ఇలా 1,110 కి.మీ. రోడ్లను గుర్తించనున్నారు. జిల్లా కేంద్రం నుంచి రాజధాని వరకు నాలుగు వరుసల రహదారిని ఏర్పాటు చేస్తారు.

# అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ గా పిఠాపురం

కాకినాడ, మార్చి 28, ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిఠాపురం నియోజకవర్గంపై పెద్దగా దృష్టి పెట్టడం లేదనిపిస్తుంది. అన్నీ తెలిసి మౌనంగా ఉంటున్నారా? లేక వాటంతట అవే సర్దుకుంటాయని భావిస్తున్నారో తెలియదు కానీ పవన్ కళ్యాణ్ మౌనం మాత్రం పిఠాపురం టీడీపీ నేతలకు ఎక్కడో కాలుతున్నట్లే కనపడుతుంది. వరసగా జరుగుతున్న ఘటనలు చూస్తుంటే పవన్ కళ్యాణ్ కు అన్నీ తెలిసి జరుగుతున్నాయని అనుకోవాలని తెలుగు తమ్ముళ్లు భావిస్తుంటే, పవన్ వస్తే అంతా సెట్ రైట్ అవతుందని జనసైనికులు చెబుతున్నారు. అసలు పిఠాపురం నియోజకవర్గాన్ని ఎందుకు జనసేన నేతలు ఇంత కాంట్రవర్సీతో కొని తెచ్చుకుంటున్నారన్న అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. పిఠాపురంలో జనసేన ఆవిర్భావ సభకు ముందు నుంచే టీడీపీ, జనసేనల మధ్య వార్ ప్రారంభమయినట్లు కనిపిస్తుంది. ఎలాగంటే మీడియా సమావేశంలో మంత్రి నాదెండ్ల మాట్లాడుతూ పిఠాపురం అంటే పవన్ కళ్యాణ్ అడ్డా అని అనడం, అక్కడ మరో నేతకు అవకాశం లేదని చెప్పడం వివాదంగా మారింది. నాదెండ్ల మనోహర్ అలాంటి వ్యాఖ్యలు చేశారంటే పవన్ కళ్యాణ్ కు తెలియకుండా చేశారని అనుకోలేం. అందులో పవన్ ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గం కావడంతో ఏం మాట్లాడినా జనసేన నేతలు ఆచితూచి మాట్లాడతారు. నాదెండ్ల మనోహర్ పవన్ కళ్యాణ్ అడ్డా పిఠాపురం అనడంతో వర్మతో పాటు అనేక మంది టీడీపీ నేతలకు కొంత ఇబ్బందికరంగా మారింది. తర్వాత ఆవిర్భావ సభలోనూ నాగబాబు చేసిన వ్యాఖ్యలు మరింత ఆజ్యాన్ని పోశాయి. పిఠాపురంలో పవన్ కళ్యాణ్ గెలుపునకు పవన్ ఒక కారణమయితే, జనసేన క్యాడర్ మరో కారణమని, ఎవరైనా తామే పవన్ విజయానికి కారణమని భావిస్తే వారి ఖర్మ అని చేసిన వ్యాఖ్యలు వర్మతో పాటు టీడీపీ స్థానిక నేతల్లో గునపాలు దిగినట్లయింది. దీంతో పాటు అదే సభలో పవన్ కళ్యాణ్ కూడా టీడీపీని అధికారంలోకి తెచ్చామని చెప్పి మరింత వివాదానికి తావిచ్చారు. అప్పటి నుంచి పిఠాపురం నియోజకవర్గంలో ఇటు టీడీపీ, అటు జనసేన నేతలు, క్యాడర్ మధ్య పొసగడం లేదన్నది యదార్థం. కానీ రెండు పార్టీల అగ్రనేతలు పిఠాపురం లో జరుగుతున్నవిషయాలను పట్టించుకోకపోవడంతో రోజురోజుకూ ముదురుతున్నాయి. తాజాగా పిఠాపురం జనసేన ఇన్ ఛార్జి మర్రెడ్డి శ్రీనివాసరెడ్డిని టీడీపీ క్యాడర్ అడ్డుకుంది. నియోజకవర్గంలో ఆర్వో ప్లాంట్ ప్రారంభం సందర్భంగా ఇరు పార్టీల కార్యకర్తల మధ్య తోపులాట జరిగింది. తమ నేత వర్మకు ఈ కార్యక్రమానికి ఆహ్వానం అందకపోవడం వల్లనే టీడీపీ శ్రేణులు బరస్ట్ అయ్యారంటున్నారు. ఇలా పిఠాపురంలో రెండు పార్టీల మధ్య పచ్చ గడ్డి వేస్తే భగ్గుమంటుంది. కానీ పవన్ కళ్యాణ్ మాత్రం విభేదాలను మాపే ప్రయత్నం చేయకపోవడం కూడా టీడీపీ నేతలకు మరింత ఆగ్రహాన్ని తెప్పిస్తుంది. ఇంత జరుగుతున్నా తమ పార్టీ నేతలకు, క్యాడర్ కు సర్దిచెప్పాల్సిన పవన్ మౌనం పాటించడం వెనక వర్మను సైడ్ చేయాలన్న లక్ష్యమే కనిపిస్తుందన్న అభిప్రాయం పిఠాపురం టీడీపీ నేతల్లో మరింత బలపడుతుంది. మరి ఈ వివాదం ఎటు దారి తీస్తుందన్నది చూడాలి.




పిఠాపురం నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులు నిర్దేశిత గడువులోపు పూర్తి చేయాలని, మౌలిక వసతుల కల్పన విషయంలో చురుగ్గా వ్యవహరించాలని అధికారులకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దిశానిర్దేశం చేశారు. పిఠాపురం నియోజక వర్గంలో ఉప ముఖ్యమంత్రి కార్యాలయ అధికారులు, పిఠాపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (పాడా) డైరెక్టర్ పర్యటించి అభివృద్ధి పనులపై సమీక్షించారు. తమ పర్యటన వివరాలను ఉప ముఖ్యమంత్రికి తెలియచేశారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ నిధులతో చేపడుతున్న రహదారి పనులు, ఉపాధి హామీ కార్యక్రమాల అమలుపై పురోగతి నివేదికలు సిద్ధం చేయాలని స్పష్టం చేశారు. నియోజకవర్గంలోని గ్రామాలు, పిఠాపురం మున్సిపాలిటీ, గొల్లప్రోలు నగర పంచాయతీల్లో తాగు నీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు. ఈ వేసవి సమయంలో నీటి సరఫరాకు ఎలాంటి అంతరాయాలు ఉండకూడదని, సమ్మర్ స్టోరేజి ట్యాంక్స్ దగ్గర తనిఖీలు చేయాలన్నారు. నియోజకవర్గం అభివృద్ధికి వివిధ పథకాల ద్వారా నిధులు సమకూరుస్తున్నాము. వాటిని సద్వినియోగం చేసి ప్రజలకు మేలు చేసే బాధ్యత అధికార యంత్రాంగంపై ఉందని పవన్ తెలిపారు. అభివృద్ధి పనులు, మౌలిక వసతుల కల్పనను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలి. ప్రతి వారం ఈ పనులపై సమీక్ష చేపడతాను. అధికారులు క్షేత్ర స్థాయి పురోగతిని నిశితంగా పరిశీలించాలి. పనుల నాణ్యత ప్రమాణాలను పరిశీలించేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయబోతున్నామన్నారు. తన కార్యాలయ దృష్టికి వచ్చిన సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు ప్రత్యేక వ్యవస్థ పని చేస్తోందని.. విద్యుత్ అంతరాయ సమస్య ఉందని తెలియగానే టిడ్కో గృహాల దగ్గర రూ.3 కోట్లతో 5 ఎం.వి.ఎ సామర్థ్యంతో కొత్త సబ్ స్టేషన్ పనులు చేపట్టామన్నారు. అమృత్ 2.0 ద్వారా పిఠాపురం పట్టణంలో తాగు నీటి సమస్యలు పరిష్కరించేందుకు ఇప్పటికే పురపాలక శాఖ అధికారులతో సమీక్ష చేశామని పిఠాపురం ? ఉప్పాడ రైల్వే గేటు వద్ద ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపగలిగామన్నారు. రూ.59.7 కోట్లు నిధులు మంజూరయ్యాయి. ఉపాధి హామీ పథకంలో రూ.40.2 కోట్లతో 444 రోడ్డు పనులు చేపట్టాము. అదే విధంగా 431 గోకులాలు పిఠాపురం నియోజకవర్గానికి ఇచ్చాము. పిఠాపురంలో ప్రభుత్వ ఆసుపత్రిని సి.హెచ్.సి. నుంచి ఏరియా ఆసుపత్రి స్థాయికి పెంచాము. అందుకు అనుగుణంగా రూ.38.32 కోట్లు నిధులు వచ్చాయి. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ప్రతి నియోజకవర్గంపై ప్రత్యేక శ్రద్ధ ఏ విధంగా చూపుతుందో తెలిపేందుకు ఇవి కొన్ని ఉదాహరణలు మాత్రమే. గౌరవ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గారి నేతృత్వంలోని కేంద్రం ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధికి అవసరమైన నిధులు సమకూరుస్తోంది. గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు మార్గదర్శకత్వంలో వాటిని సద్వినియోగపరుస్తున్నాము. ఈ క్రమంలో అధికారులు, ఉద్యోగులు సానుకూల దృక్పథంతో పని చేస్తే సత్ఫలితాలు వస్తాయన్నారు. నియోజకవర్గంలో శాంతిభద్రతల అంశంపై ప్రత్యేక సూచనలు చేశారు. పిఠాపురం నియోజక వర్గ పరిధిలో పోలీసింగ్ వ్యవహారంపై పత్రికల్లో వచ్చిన కథనాలను ఉటంకిస్తూ, నాలుగు పోలీస్ స్టేషన్లలో ఉన్న పరిస్థితిపై ఇంటెలిజెన్స్ నివేదిక తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అవినీతికి పాల్పడుతున్న పోలీసు అధికారుల మూలంగా శాఖ చులకన అవుతోందన్నారు. ప్రజలను ఇబ్బందిపెట్టే నేరస్తులనే కాదు, వారికి అండగా ఉండే నాయకులను, పోలీసులను కూడా ఉపేక్షించకూడదన్నారు. తన దృష్టికి వచ్చిన కొన్ని అంశాలను వివరించి వాటిని సత్వరమే జిల్లా పోలీసు అధికారులకు తెలియచేయాలని తన కార్యాలయ అధికారులను ఆదేశించారు.

# ఇలా అయితే ఎలా..

## తమ్ముళ్ల మథనం

విజయవాడ, మార్చి 28, నాటి ప్రభుత్వంలో వైఎస్ జగన్ నా ఎస్.సిలు, నా బీసీలు, నాఎస్టీలంటూ ప్రతి చోట నినాదాలు చేసేవారు. పేదరికంతో సంబంధం లేకుండా జగన్ నాడు తీసుకున్న కొన్ని నిర్ణయాలతో మిగిలిన వర్గాలు దూరమయ్యాయి. ప్రధానంగా రెడ్డి సామాజికవర్గంతో పాటు అగ్రకులాలన్నీ దూరం కాగా, నా ఎస్సీ, నా ఎస్టీ, నా బీసీలన్నవారు కూడా జగన్ కు చేరువ కాలేదు. ఫలితంగా మొన్నటి ఎన్నికల్లో జగన్ దారుణంగా ఓడిపోయారన్న విశ్లేషణలు వినపడుతున్నాయి. అన్ని వర్గాలను కలుపుకుని పోతూ, పేదరికంలో కులాలు, మతాలు చూడకుండా ఉండాలన్నది అందరి ఆలోచన. అలా చేయకపోబట్టే జగన్ తాను ఎన్ని సంక్షేమ పథకాలను అమలు చేసినా గెలుపును అందుకోలేకపోయారు. ఇప్పుడు చంద్రబాబు నాయుడు కూడా అదే తరహా రాజకీయాలు చేయడమేంటని టీడీపీలోని సోషల్ మీడియాలోనే ప్రశ్నిస్తున్నారు. చంద్రబాబు నాయుడు తీసుకున్న నిర్ణయాలతో కొన్ని వర్గాలు దూరమయ్యే అవకాశముందన్న హెచ్చరికలు వినపడుతున్నాయి. సోషల్ మీడియాలో కూడా తెలుగుదేశం పార్టీకి చెందిన కార్యకర్తలు, నేతలు కూడా చంద్రబాబు నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ పోస్టులు పెడుతున్నారంటే అందుకు జాగ్రత్తలు పడాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెబుతున్నారు. లేకుంటే జగన్ కు పట్టిన గతే టీడీపీకి కూడా పడుతుందని తెలుగు తమ్ముళ్లు హెచ్చరిస్తున్నారు. అందుకే ఆచితూచి నిర్ణయాలు తీసుకోవాలంటూ చంద్రబాబుకు పరోక్షంగా హెచ్చరికలు జారీ చేస్తున్నారు. సోషల్ మీడియాలో ఒక పోస్టింగ్ ఇలా కనపడుతుంది. “చంద్రబాబు చేసే పనులు ఇట్లాగే ఉంటాయి పవర్ హ్యాండ్ లూమ్ కి ఉచిత విద్యుత్ ఇవ్వచ్చు. కానీ చం నేతన్న ఇళ్లకు కూడా ఉచితంగా విద్యుత్తు ఇస్తానంటున్నారు. వాళ్ల ఓట్లు ఒక నాలుగు లక్షలు ఉంటాయి వీళ్ళకిస్తే మిగతా బీసీ కులాలు కోటి పైన ఓట్లు పోగొట్టుకుంటారు. హ్యూమన్ సైకాలజీ చదివి రాజకీయాల్లోకి రావాలి. ఆ వర్గం నాలుగు ఐదు లక్షలు ఓట్లలో మనకు ఒక 65% పడి ఉంటే జగన్ కు 35% పడి ఉంటాయి . చంద్రబాబు ఇప్పుడు ఉచిత విద్యుత్ ఇస్తానంటున్నాడు. ఇళ్ళకి ఆయన ఉచిత విద్యుత్తు ఇచ్చిన ఒక ఫైవ్ పర్సెంట్ మారుతాయి అంటే ఒక 25 వేల ఓట్లు మారుతాయి కానీ 30 నుంచి 40 లక్షల కోట్లు యాంటీ అవుతాయి. ఈ చిన్న లాజిక్ మర్చిపోతే ఎట్లా?” అని ప్రశ్నించారు. “మా ఊళ్లో కరుడుగట్టిన వైసిపి వాడికి సీఎం రిలీఫ్ ఫండ్ ఇచ్చారు. అతనికి పని చేసి పెట్టారని 100 మంది కార్యకర్తలు యాంటీ అయిపోయారు” అంటూ పోస్టు వైరల్ గా మారింది.

## సజ్జల రామకృష్ణారెడ్డి, భార్గవరెడ్డిలకు ముందస్తు బెయిల్

విజయవాడ, మార్చి 28,సజ్జల రామకృష్ణారెడ్డి,ఆయన కుమారుడు సజ్జల భార్గవరెడ్డి ముందస్తు బెయిల్ పొందారు. ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ లపై అనుచిత వ్యాఖ్యల కేసులో ఇటీవల పోసాని కృష్ణమురళిని అరెస్టు చేశారు. ఈ సందర్భంగా రైల్వే కోడూరు పోలీసులకు తను మాట్లాడిన మాటలు, ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ లపై ఉపయోగించిన భాష అంతా సజ్జల రామకృష్ణారెడ్డి, ఆయన కుమారుడు భార్గవ్ రెడ్డి ప్రోద్భలం వల్లనే మాట్లాడానని నేరం అంగీకరిస్తూ వాంగ్మూలం ఇచ్చారు. దీంతో తమనూ అరెస్టు చేసే అవకాశం ఉందని భావించి వీరిద్దరూ కోర్టును ఆశ్రయించారు. తమకు ముందస్తు బెయిల్ మంజూరు చెయ్యాలని కోరారు. వారి పిటిషన్ ను విచారించిన హైకోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. అన్నమయ్య జిల్లా ఓబులవారిపల్లెలో నమోదు చేసిన కేసులో అరెస్ట్ చేస్తారన్న ఆందోళన ఉందని వారు కోర్టులో వాదించారు. తాము అమాయకులమని, తమను అనవసరంగా ఈ కేసులో ఇరికిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కేసులో ఏ1గా ఉన్న పోసాని తమ పేర్లను వాంగ్మూలంలో చెప్పారని, అది తప్ప ఇందులో తమ పాత్ర ఉందని చెప్పేందుకు ఎలాంటి ఆధారాలు లేవని కోర్టు దృష్టికితీసుకెఎళ్లారు. రాజకీయ ప్రతీకారంతో తప్పుడు కేసులో ఇరికించేందుకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. గుంటూరు జిల్లాలో, పులివెందులలో తమకు శాశ్వత నివాసాలు ఉన్నాయని, తప్పించుకుపోయే ప్రశ్నే లేదని, అవసరమైనప్పుడు దర్యాప్తు అధికారి ముందు హాజరవుతామని అన్నారు. కాబట్టి తమను ఈ కేసులో అరెస్ట్ చేయకుండా ముందస్తు బెయిలు మంజూరు చేయాలని కోర్టులో కోరారు. ఈ మేరకు కోర్టు బెయిల్ మంజరు చేసింది. వైసీపీ అధికారంలో ఉండగా చంద్రబాబు, లోకేష్, పవన్ కళ్యాణ్ లపై ప్రెస్ మీట్ లు పెట్టి రాయలేని భాషలో దుర్భాషలాడారు పోసాని. కూటమి అధికారం లోకి రాగానే తాను ఇకపై రాజకీయాలకు దూరంగా ఉంటానని ప్రకటించి సైలెంట్ అయిపోయారు పోసాని. అయితే గతంలో ఆయన వాడిన భాష తమ మనోభావాలు దెబ్బతీసాయి అంటూ కంప్లైంట్స్ రావడం తో పోలీసులు ఆయనను అరెస్ట్ చేశారు. అయితే సజ్జల చెబితేనే తాను అలా తిట్టాను అంటూ పోసాని పోలీసులు ముందు ఒప్పుకున్నారు.వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు ఆ పార్టీ సోషల్ మీడియా బాధ్యతలను సజ్జల కుమారుడు భార్గవ్ రెడ్డి నిర్వహించారు. అప్పటి సోషల్ మీడియా యాక్టివిస్టులు, అందరు ఫ్రీ లాన్స్ జర్నలిస్టులు, వైసీపీకి అనుకూలంగా పనిచేసిన యూట్యూబర్లు భార్గవ్ రెడ్డి కనుసన్నల్లోనే పనిచేసేవారని అప్పటి ప్రతిపక్షమైన టిడిపి జనసేన పార్టీల నేతలు కార్యకర్తలపై సోషల్ మీడియాలో చెప్పలేని భాషతో విరుచుకుపడింది భార్గవ్ రెడ్డి సూచనలతోనే అని టిడిపి జనసేన నాయకులు ఆరోపిస్తూ ఉంటారు. ఇప్పుడు జరుగుతున్న పరిణామాలన్నీ వాటిని దృష్టిలో పెట్టుకుని తమను అరెస్టు చేసే దిశగా నడుస్తున్నాయని భావించిన భార్గవ్ రెడ్డి ,అయన తండ్రి సజ్జల ముందస్తు బెయిల్ పొందారు.

# కొరకుగాని కొయ్యలా మారుతున్న అధికారులు

తిరుపతి, మార్చి 28, ఉమ్మడి చిత్తూరు జిల్లాలో గత వైసీపీ హాయంలో పనిచేసిన అఖిల భారత సర్వీసు అధికారులు ఆ పార్టీ కార్యకర్తల్లా పనిచేశారన్న ఆరోపణలు ఉన్నాయి. ఇప్పుడు కూడా వారు కూటమి ప్రభుత్వం అంటే లెక్క లేనట్లు వ్యవహరిస్తున్నారని టిడిపి నేతలు సీరియస్ అవుతున్నారు. ముఖ్యంగా ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఈ పరిస్థితి దారుణంగా ఉందని నాయకులు వాపోతున్నారట. ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు వ్యవహారిస్తున్న తీరుతో అసలేం జరుగుతుందో అంతుపట్టడం లేదని క్యాడర్ వాపోతోంది. సీఎం వచ్చినప్పుడు మాత్రం తల ఊపి తర్వాత తమదైన రీతిలో ఇష్టానుసారం వ్యవహారిస్తున్నారనే టాక్ వినిపిస్తోంది. సీఎంఓలోని కొంతమంది అధికారుల సహకారంతో వారు ఆడింది అట పాడింది పాటగా తయారైందంట.చిత్తూరు ఎస్పీ మణికంఠ చందోలు తీరుపై బహిరంగంగా విమర్శలు చేసారు మాజీ మంత్రి, టిడిపి సీనియర్ నాయకుడు, పలమనేరు ఎమ్మెల్యే అమర్‌నాథ్ రెడ్డి. పుంగనూరులో టిడిపి కార్యకర్త రామకృష్ణను వైసీపీ కార్యకర్తలు, నాయకులు కలసి హత్య చేశారు. దానిపై అమర్‌నాథ్ మదనపల్లిలో మీడియాతో మాట్లాడుతూ ఎస్పీ ఇప్పటికి వైసీపీ తొత్తులుగా ఉన్న పోలీసులను కొనసాగిస్తున్నారని విమర్శించారు. దాన్ని మనసులో పెట్టుకొని ఎస్పీ ఏకంగా వందలాది పోలీసులను ఇష్టానుసారం బదిలీలు చేసారని తాజాగా అమర్నాథ్ రెడ్డి అగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీకి అనుకూలంగా ఉన్న వారిని బదిలీ చేయమంటే అందరిని బదిలీ చేసి వారి పెళ్ళాం పిల్లల చేత తనను తిట్టిస్తున్నారని మండిపడ్డారు.బదిలీల సందర్భంగా స్థానిక ప్రజా ప్రతినిధుల ఇచ్చిన సిఫార్సులను బుట్ట దాఖలు చేసారట. క్షేత్ర స్థాయిలో డిఎస్పీ, సీఐలను కనీసం వారి గురించి ఏమాత్రం డేటా తీసుకోకుండా నాలుగు సంవత్సరాలు, ఐదు సంవత్సరాల స్టాండింగ్ పేరుతో బదిలీ చేశారని, దాంతో పాటు మహిళ పీఎస్‌లో రిటైర్‌మెంట్‌కు దగ్గరలో ఉన్న వారిని తీసుకెళ్ళి సమస్యాత్మక స్టేషన్‌లకు పంపారంట. మొత్తం మీదా కావాలనే టిడిపికి చెడ్డ పేరు వచ్చే విధంగా అయన చేశారని అంటున్నారు.జిల్లాలో రెవెన్యూతో పాటు ఇతర శాఖలలో కూడా ఇదే పరిస్థితి ఉందంట. గత ప్రభుత్వంలో కీలక శాఖలలో కొనసాగిన వారికి ఇన్ చార్జ్ బాధ్యతలు ఇచ్చి కొనసాగిస్తున్నారంట. గతంలో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి ఓఎస్డీగా పనిచేసిన వ్యక్తికి కీలక బాధ్యతలు ఇచ్చారని ఒక ఎమ్మెల్యే సీఎంఓ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదంట. అదే విధంగా తిరుపతి నగరపాలక సంస్థలో కమిషనర్ కూటమి నేతలను ఏ మాత్రం పట్టించుకోవడం లేదని ఫిర్యాదు చేసారట. గతంలో డిప్యూటేషన్ పై వచ్చిన నగర పాలక సంస్థ డిప్యూటి కమిషనర్‌ను బదిలీ చేయాలని ప్రభుత్వ ఆదేశాలున్నా ఏమాత్రం పట్టించుకోకుండా కొనసాగిస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి.అన్నమయ్య జిల్లాలో జిల్లా జాయింట్ కలెక్టర్ కూటమి నేతలకు కనీసం అపాయింట్‌మెంట్ కూడా ఇవ్వడం లేదంటున్నారు. తంబల్లపల్లి, మదనపల్లిల్లో పనిచేస్తున్న పోలీసు అధికారులు దందాలకు పాల్పడుతున్నారనే అరోపణలు ఉన్నాయి. అధికారుల తీరుతో విసిగి పోతున్నామని కార్యాకర్తలు వాపోతున్నారు. వారందరు సిఎంఓ తమకు అండగా ఉందని అంటున్నారట. నాయకుడు ఎవరైనా ప్రశ్నిస్తే సిఎంఓలోని ఓ అధికారి పేరు చెబుతున్నారంట. గతంలో తిరుపతి నగర పాలక సంస్థ స్టాండింగ్ కౌన్సిల్ ఎంపికలో టిడిపికి చెందిన న్యాయవాదికి కాకుండా మరో వ్యక్తి కి ఇవ్వడానికి ప్రయత్నించారు. అప్పుడు నిలదీస్తే కమిషనర్ సిఎంఓలోని ఒక అధికారి పేరు చెప్పి బెదిరించారంట.గతంలో డిప్యూటేషన్ మీద వచ్చిన అర్డీఓలను యధావిధిగా కొనసాగిస్తున్నారు. వారంత వైసీపీ సానుభూతిపరులన్న ఆరోపణలున్నాయి. చివరకు పదవి విరమణ పొందిన అధికారిని సైతం సలహాదారుగా కొనసాగిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. గత ప్రభుత్వంలో డిప్యూటేషన్ పై వచ్చిన వారిని బయటకు పంపడానికి మీనామేషాలు లెక్కిస్తున్నారట. మొత్తం మీద ఎన్నికలలో తాము కష్ట పడి పనిచేసామా? లేకా అఖిల భారత సర్వీసు అధికారులు పనిచేసారా అని నాయకులను కార్యకర్తలు ప్రశ్నిస్తున్నారట. మరో వైపు గత 9నెలలుగా జిల్లాలో జరుగుతున్న పరిణామాలపై సీనియర్ నాయకులు గళం విప్పడానికి సిద్ధమవుతున్నారట. అత్మాభిమానం చంపుకుని అధికారుల పెత్తనంలో బతకడం కంటే రాజకీయాలకు దూరం కావడం మేలని చాలామంది సీనియర్ కార్యకర్తలు, పార్టీ అవిర్భావం నుంచి పనిచేసిన వారు అభిప్రాయపడుతున్నారు.

# తిరుమలలో సేంద్రియ ఉత్పత్తుల బండారం

తిరుమల, మార్చి 28, కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీ వెంకటేశ్వరుడు.. ఆపద మొక్కుల స్వామి. అందుకే క్షణం పాటు వెంకన్న దర్శనం దొరికితే చాలు అన్నది భక్తుల ఆశ. అందుకే ఎన్నో వ్యయ ప్రయాసలు లెక్క చేయక శ్రీవారి దర్శనం కోసం పరితపిస్తారు. శ్రీవారి నిత్య నైవేద్యాలు, ప్రసాదాల పరమ పవిత్రంగా భావిస్తుంటారు. అలాంటి ప్రసాదాల కోసం సరఫరా చేసిన సేంద్రియ ఉత్పత్తుల బండారం బయట పడింది. ఆర్గానిక్ సరుకుల వ్యవహారంలో డొంక కదిలింది. నిబంధనలకు విరుద్ధంగా దాతలకు ప్రయోజనాలు చేకూర్చినట్లు తేలడంతో టీటీడీ చర్యలు చేపట్టింది. ఇప్పటికే ఆర్గానిక్ ప్రసాదాల తయారీని నిలిపి వేసిన టీటీడీ అంతులేని ప్రయోజనాలను పొందిన దాతలకు చెక్ పెట్టింది.తిరుమల శ్రీవెంకటేశ్వరుడు అలంకార ప్రియుడే కాదు. మంచి భోజన ప్రియుడు కూడా. అందుకే వెంకన్నకు రోజు వివిధ రకాల నిత్య నైవేద్యాలు ప్రసాదాలు శ్రీవారి వంటశాలలో తయారవుతాయి. ఎంతో రుచి సువాసన భక్తులను నోరూరించేలా ఉంటాయి. అయితే అలాంటి ప్రసాదాల తయారీ లో గత ప్రభుత్వం అపచారం జరిగిందన్న కూటమి ప్రభుత్వం సేంద్రియ ఉత్పత్తుల సరఫరాలో జరిగిన లాలూచీని బయటపెట్టింది.శ్రీ వెంకటేశ్వర నిత్య నైవేద్యాలకు ఆర్గానిక్ సరుకులను వాడాలని తీర్మానించిన గత ప్రభుత్వం, ఇందులో భాగంగానే అప్పట్లో రైతుల నుంచి సేంద్రియ ఉత్పత్తులను సేకరించింది. ఈ మేరకు నిర్ణయించి అమలు చేసింది. 2021లో ప్రకృతి వ్యవసాయం చేసే రైతులను ప్రోత్సహించి, సేంద్రియ ఉత్పత్తులతో వెంకన్న నిత్య నైవేద్యాలు తయారు చేసేందుకు టీటీడీ ఉపక్రమించింది. ఈ మేరకు తయారు చేసిన ప్రసాదాలు రుచిగా లేవన్న ఆరోపణలు అప్పట్లో వచ్చినా టీటీడీ పెద్దగా పట్టించుకోకుండానే ఆర్గానిక్ ఉత్పత్తులతోనే ప్రసాదాల తయారీ కొనసాగించింది. అయితే రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆర్గానిక్ ఉత్పత్తులతో తయారు చేస్తున్న ప్రసాదాలను నిలిపి వేసింది. ఈ వ్యవహారంపై టీటీడీ పాలక మండలి కూడా దృష్టి పెట్టింది. ఎవరి ప్రయోజనాల కోసం సేంద్రియ ఉత్పత్తులను ప్రసాదాల తయారీ కోసం వినియోగించారు. సరఫరా చేసిన వాళ్లకు, దాతలుగా ఆర్గానిక్ సరుకులు ఇచ్చిన వారికి సమకూర్చిన ప్రయోజనాలపై ఆరా తీసింది.ఈ మేరకు గతేడాది అక్టోబర్ లో జరిగిన పాలక మండలిలోనే ఈ వ్యవహారం చర్చకు వచ్చింది. నాసిరకం సరుకులకు చెక్ పెట్టి ప్రసాదాల తయారీలో నాణ్యత పెంచిన టీటీడీ ఆర్గానిక్ ఉత్పత్తుల వ్యవహారంపై విజిలెన్స్ విచారణ నిర్వహించింది. గత ప్రభుత్వ హయంలో టీటీడీకి ఆర్గానిక్ సరుకులు సరఫరా చేసిన వారి వివరాలను సేకరించింది. పొందిన ప్రయోజనాలపై దృష్టి పెట్టిన విజిలెన్స్, ప్రకృతి వ్యవసాయం చేసి ఉత్పత్తులను టీటీడీకి సరఫరా చేసిన రైతులను ఆరా తీసింది. దీంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. అమలాపురం కు చెందిన శ్రీనివాస సేవా ట్రస్ట్ పేరుతో ఓ స్వచ్ఛంద సంస్థ నిర్వాకం వెలుగు చూసింది.నిమ్మకాయల సత్యనారాయణ అనే వ్యక్తి సేంద్రియ ఉత్పత్తులను సరఫరా చేయడం ద్వారా అంతులేని ప్రయోజనాలు పొందినట్లు గుర్తించిన విజిలెన్స్ ఈ మేరకు లోతుగా దర్యాప్తు నిర్వహించింది. ప్రకృతి వ్యవసాయం చేసి టీటీడీకి సేంద్రియ ఉత్పత్తులను సరఫరా చేసిన రైతులు 85 మంది వరకు ఉన్నారని, వాళ్లను దాతలుగా గుర్తించి డొనేషన్ పాసు పుస్తకాలు జారీ చేసినట్లు గుర్తించింది. శ్రీవారికి రూ.10 లక్షలు డొనేషన్ చేసే దాతలకు ఇచ్చే ప్రివిలైజ్‌ను కల్పించిన టీటీడీ ఈ మేరకు డొనేషన్ పాస్ పుస్తకాలులను జారీ చేసినట్లు విజిలెన్స్ గుర్తించింది. ఏడాదిలో మూడుసార్లు శ్రీవారిని వీఐపీ బ్రేక్ దర్శనం చేసుకునేందుకు ఛాన్స్ ఉన్న డొనేషన్ పాస్ పుస్తకాన్ని పొందిన సత్యనారాయణ ఈ వ్యవహారంలో కింగ్ పిన్ గా గుర్తించింది. ప్రకృతి వ్యవసాయం చేసి సేంద్రియ ఉత్పత్తులను టీటీడీకి సరఫరా చేశామన్న రైతుల వద్దకే వెళ్లి వివరాలు సేకరించింది. ఇందులో చాలామంది రైతులు అలాంటి ఉత్పత్తులు సాగు చేయలేదని, కొందరు రైతులే కాదని తేలింది. దీంతో అవాక్కైనా టీటీడీ మూడు రోజుల క్రితం జరిగిన బోర్డు సమావేశంలో కీలక నిర్ణయం తీసుకుంది. టీటీడీకి సేంద్రీయ సరుకుల పేరుతో నాసిరకం సరుకులు సరఫరా చేసినట్లుగా భావించింది.

# తెరపైకి పీ 5 పాలసీ

గుంటూరు, మార్చి 28,ఏపీలోవిప్లవాత్మక పాలన అందించేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. 2047 నాటికి రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్ గా మార్చాలని భావిస్తోంది. రాష్ట్రంలో పేదరిక నిర్మూలన లక్ష్యంగా పావులు కదుపుతోంది ఏపీ ప్రభుత్వం. ఉగాది నుంచి పి ఫోర్ పాలసీని ప్రారంభిస్తున్నట్లు సీఎం చంద్రబాబు ప్రకటించారు. అమరావతిలో రెండు రోజులపాటు కలెక్టర్ల సమావేశం జరిగిన సంగతి తెలిసిందే. సీఎం చంద్రబాబు కలెక్టర్లకు దిశా నిర్దేశం చేశారు. పేదరికం లేని ఏపీ కోసం అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.కాగా కలెక్టర్ల సదస్సులో ఈసారి పి ఫోర్ అంశమే ప్రాధాన్యంగా నిలిచింది. ‘ పబ్లిక్, ప్రైవేట్, పీపుల్ ఫార్చునర్ షిప్’.. ఇలా పి ఫోర్ గా తీసుకొని రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలని చంద్రబాబు భావిస్తున్నారు. అదే విషయాన్ని కలెక్టర్ల సదస్సులో వివరించి ప్రయత్నం చేశారు. ఇప్పటికే స్వర్ణాంధ్ర 2047 టార్గెట్ పెట్టుకున్న సంగతి తెలిసిందే. అందులో పది సూత్రాలను పరిగణలోకి తీసుకున్నారు. అందులో 0 పేదరికం ఒకటి. ఆర్థిక అంతరాలు తగ్గించేందుకు అధిక నికర విలువ కలిగిన వ్యక్తులు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు వారు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు



# సినిమా




# నాగ చైతన్య ఒత్తిడిలో ఉంటే మ్యాడ్...!



నార్నె నితిన్, సంగీత్ శోభన్, రామ్ నితిన్ నటించిన 'మ్యాడ్ స్క్వేర్' సినిమా రేపు ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ తాజాగా హైదరాబాద్‌లో జరిగింది. 'తండేల్' స్టార్ నాగ చైతన్య మ్యాడ్ స్క్వేర్ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో ముఖ్య అతిథిగా హాజరు అయ్యాడు. తండేల్ సినిమా తర్వాత నాగ చైతన్య పెద్దగా మీడియా ముందు కనిపించలేదు. భార్య శోభితతో కలిసి ఆ మధ్య విదేశాలకు వెళ్లిన నాగ చైతన్య తిరిగి వచ్చి తదుపరి సినిమా పనిలో బిజీగా ఉన్నాడు. కొత్త సినిమా త్వరలో ప్రారంభం అయ్యే అవకాశాలు ఉన్నాయి. ఈ సమయంలో నాగ చైతన్య అనూహ్యంగా సడెన్‌గా మ్యాడ్ స్క్వేర్ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో కనిపించి సర్‌ప్రైజ్ చేశాడు. ఖ ఎంపురాన్ మ్యాడ్ స్క్వేర్ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో నాగ చైతన్య మాట్లాడుతూ.. ట్రైలర్ చూశాను, మ్యాడ్ స్క్వేర్ కాదు.. మ్యాడ్ మ్యాక్స్ అన్నట్లు ఉంది. ఈ ప్రీ రిలీజ్ వేడుకలో పాల్గొనడం సంతోషంగా ఉంది. నాకు ఒత్తిడి అనిపించిన ప్రతిసారి మ్యాడ్ సినిమాలోని కామెడీ సీన్స్ చూస్తూ ఉంటాను. ఇలాంటి కామెడీ సినిమాలు ఆరోగ్యానికి మంచిది. మూడ్ సరిగా లేని సమయంలో మ్యాడ్ లాంటి సినిమాలు చూడమని డాక్టర్లు సూచించాలి అనేది నా అభిప్రాయం. ఇలాంటి కామెడీ సినిమాలను చూడటం ద్వారా ఫ్రెండ్స్, ఫ్యామిలీతో సరదాగా గడిపేలా చేస్తాయి. కొత్త ఫ్రెండ్స్‌ను పరిచయం చేస్తాయి. మ్యాడ్ సినిమాతో ఈ ముగ్గురు హీరోలు స్టార్స్ అయ్యారు. ప్రతి ఇంట్లోనూ వీరి పేర్లు గుర్తు పెట్టుకుంటున్నారు. దర్శకుడు కళ్యాణ్‌తో ఒక కథ గురించి కూర్చున్న సమయంలో ఆయన నరేషన్‌కి పడిపడి నవ్వాను. ఆయన ఈ సినిమాను ఎలా తీసి ఉంటాడో ఊహించగలను అన్నాడు. ప్రేమమ్ సినిమాతో నాగవంశీతో నాగ చైతన్య జర్నీ మొదలైంది. అతడి ధైర్యమే అతడిని ఇంత దూరం తీసుకు వచ్చింది. నిర్మాత చినబాబు గారంటే నాకు చాలా ఇష్టం. నిర్మాతగా హారిక మరిన్ని విజయాలను అందుకోవాలని కోరుకుంటున్నాను. ఇప్పటికే మ్యాడ్ స్క్వేర్ సినిమాకు అంచనాలు ఉన్నాయి. తప్పకుండా మంచి విజయాన్ని సొంతం చేసుకుంటుంది అనే నమ్మకం ఉంది. మ్యాడ్ 2 మాత్రమే కాదు మ్యాడ్ 100 కూడా రావాలని కోరుకుంటున్నాను అని నాగ చైతన్య చిత్ర యూనిట్ సభ్యులకు ఆల్ ది బెస్ట్ చెప్పాడు. బ్లాక్ టీషర్ట్ లో నాగ చైతన్య సింప్లీ సూపర్ లుక్‌తో ఆకట్టుకున్నాడు. చందు మొండేటి దర్శకత్వంలో నాగ చైతన్య నటించిన 'తండేల్' బాక్సాఫీస్ వద్ద వంద కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది. చైతూ కెరీర్‌లో మొదటి వంద కోట్ల వసూళ్లు నమోదు చేసిన సినిమా దక్కింది. దాంతో ఆయన తదుపరి సినిమాపై సహజంగానే అంచనాలు భారీగా ఉంటాయి. ఆ అంచనాలకు తగ్గట్లుగా చైతూ తన తదుపరి సినిమాను కార్తీక్ దండు దర్శకత్వంలో చేయబోతున్నాడు. చైతూ కెరీర్‌లో 24వ సినిమాగా రూపొందబోతున్న ఆ సినిమాను త్వరలో ప్రారంభించబోతున్నారు. మరో వైపు నాగ చైతన్య ఒక వెబ్ సిరీస్‌లో నటించేందుకు గాను రెడీ అవుతున్నాడనే వార్తలు వస్తున్నాయి. పూర్తి వివరాలు త్వరలో వెల్లడి అయ్యే అవకాశాలు ఉన్నాయి.

# స్వాతి రెడ్డితో ఆమెకి కలిసి వచ్చేనా..?



'సామజవరగమన' సినిమాతో హీరోయిన్‌గా తెలుగు ప్రేక్షకులను మెప్పించిన ముద్దుగుమ్మ రేబా మోనికా జాన్. ఈ బెంగళూరు ముద్దుగుమ్మ మలయాళ సినీ ఇండస్ట్రీలో దాదాపు పదేళ్ల క్రితమే ఎంట్రీ ఇచ్చింది. అయితే లక్ కలిసి రాకపోవడంతో మెల్ల మెల్లగా సినిమాలు చేస్తూ వస్తుంది. మలయాళం, తమిళ్ సినిమాల్లో నటిస్తూ వస్తున్న ఈ అమ్మడు తెలుగులోనూ ఎంట్రీ ఇచ్చింది. మొదటి సినిమా కమర్షియల్‌గా బిగ్ సక్సెస్ కాలేదు. దాంతో రేబా మోనికా టాలీవుడ్‌లో హీరోయిన్‌గా ఆఫర్లు దక్కించుకోవడంకు కాస్త సమయం పట్టవచ్చు అనుకుంటున్న సమయంలో అనూహ్యంగా మ్యాడ్ స్క్వేర్ లో ఐటెం సాంగ్ చేయడం ద్వారా వార్తల్లో నిలిచింది. స్వాతి రెడ్డి అంటూ సాగే పాటలో మోనికా నటించింది. ఎంపురాన్ మ్యాడ్ హిట్ కావడంతో మ్యాడ్ స్క్వేర్ సినిమాపై అంచనాలు ఉన్నాయి. పైగా ముగ్గురు హీరోలు ప్రమోషన్ కోసం తెగ కష్టపడ్డారు. రీల్స్, ఫన్నీ వీడియోలు, ఫన్నీ ఇంటర్వ్యూలు ఇలా ఏ ఒక్కటి వదలకుండా మ్యాడ్ స్క్వేర్ సినిమాను ప్రమోట్ చేశారు. ప్రమోషన్స్ ఎక్కువ చేసినప్పటికీ రాబిన్‌హుడ్ నుంచి గట్టి పోటీ ఎదురు అవుతుంది. భీమ్స్ సిసిరిలియో సంగీతం అందించిన స్వాతి రెడ్డి పాటకి పాజిటివ్ రెస్పాన్స్ దక్కింది. ఆ పాటలో రేబా మోనికా కనిపించబోతుంది. హీరోయిన్‌గా టాలీవుడ్‌లో సెటిల్ కావాలని ఆశ పడుతున్న ఈమె ఐటెం సాంగ్ చేసిందేంటి అంటూ కొందరు పెదవి విరిస్తే, కొందరు మాత్రం ఆమె నిర్ణయాన్ని సమర్థిస్తున్నారు. ఇటీవల ఒక ఇంటర్వ్యూలో స్వాతి రెడ్డి సాంగ్‌లో నటించడంపై రేబా మోనికా స్పందించింది. మ్యాడ్ హిట్ అయింది కనుక ఈ సినిమాలో భాగం కావాలని అనుకున్నాను. అందుకే కేవలం ఒక్క పాటలో మాత్రమే అయినా కనిపించేందుకు ఓకే చెప్పాను. మ్యాడ్ స్క్వేర్ ప్రత్యేక పాట ఆఫర్ నా వద్దకు వచ్చిన సమయంలో పెద్దగా ఆలోచించలేదు. తెలుగులో హీరోయిన్‌గా సెటిల్ కావాలి అనుకుంటున్న ఈ అమ్మడు ఐటెం సాంగ్‌కి ఓకే చెప్పడం అనేది తప్పుడు నిర్ణయం అంటూ కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తే, కొందరు మాత్రం ఈమె తీసుకున్న నిర్ణయం వల్ల ఈమె కెరీర్ మారిపోతుందని పాజిటివ్ వ్యాఖ్యలు చేస్తున్న వారు కొందరు. పుష్ప 2 సినిమాలో శ్రీలీల ఐటెం సాంగ్ చేయడంతో పాన్ ఇండియా రేంజ్‌లో గుర్తింపు దక్కించుకుంది. అందుకే సామజవరగమన సినిమాతో పెద్దగా గుర్తింపు సొంతం చేసుకోలేక పోయినా ఈమెకు స్వాతి రెడ్డి గుర్తింపు తెచ్చి పెట్టే అవకాశాలు ఉన్నాయి. మ్యాడ్ స్క్వేర్ సినిమాకి పాజిటివ్ రెస్పాన్స్ వస్తే టాలీవుడ్‌లో సినిమా అవకాశాలు దక్కించుకోవచ్చు. మ్యాడ్ స్క్వేర్ ఫలితంను బట్టి మోనికా ఫ్యూచర్ ఏంటి అనేది తేలిపోనుంది. కనుక ఆమె ప్రస్తుతం మ్యాడ్ స్క్వేర్ సినిమా ఫలితం కోసం ఆసక్తిగా ఎదురు చూస్తోంది.

# రష్మిక కష్టానికి ప్రతిఫలం వస్తుందా ?


సౌత్ సినిమాలు, బాలీవుడ్ సినిమాలతో బ్యాక్ టు బ్యాక్ విజయాలను సొంతం చేసుకున్న రష్మిక మందన్న రంజాన్ సందర్భంగా 'సికిందర్' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు రెడీ అవుతోంది. బాలీవుడ్ సూపర్ స్టార్ సల్మాన్ ఖాన్ హీరోగా నటించిన సికిందర్ సినిమాకు తమిళ్ స్టార్ దర్శకుడు మురుగదాస్ దర్శకత్వం వహించిన విషయం తెల్సిందే. సినిమాకు ఇప్పటి వరకు పెద్దగా బజ్ క్రియేట్ కాలేదు. కానీ రష్మిక నటించింది అనే ఒకే ఒక్క కారణం వల్ల చాలా మంది సినిమాపై పాజిటివ్‌గా ఉన్నారు. సల్మాన్ ఖాన్ గతంలో ఎప్పుడు లేని విధంగా తీవ్రమైన ఒడిదొడుకులు ఎదుర్కొంటున్నాడు. రష్మిక సెంటిమెంట్ కారణంగా సల్మాన్‌కి హిట్ పడే అవకాశాలు ఉన్నాయని ఫ్యాన్స్ నమ్మకంగా ఉన్నారు. ఎంపురాన్ యానిమల్, పుష్ప 2, ఛావా సినిమాలతో రష్మిక బాక్సాఫీస్ వద్ద చేసిన హంగామా గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు, మూడు సినిమాలతో దాదాపు రూ.3300 కోట్ల వసూళ్లను తన ఖాతాలో కేవలం ఏడాదిన్నర లోపే సొంతం చేసుకుంది. మూడు సినిమాల్లోనూ పవర్ ఫుల్ భార్య పాత్రలో కనిపించింది. ముఖ్యంగా ఛావా సినిమాలో



నటనతో మెప్పించింది అంటూ విమర్శకుల ప్రశంసలు దక్కించుకుంది. ఛావా సినిమా జోరు ఇంకా కంటిన్యూ అవుతూనే ఉంది. ఇలాంటి సమయంలో రాబోతున్న సికిందర్ సినిమాతో రష్మిక తన సక్సెస్ జర్నీని కంటిన్యూ చేసే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఛావా సినిమా ప్రమోషన్‌లో రష్మిక కుంటుకుంటూ వచ్చిన విషయం తెల్సిందే. కాలికి అయిన గాయంను లక్ష్య పెట్టకుండా ఛావా ప్రమోషన్స్‌లో పాల్గొంది. ఈ ఏడాది ఆరంభంలో రష్మిక జిమ్‌లో వర్కౌట్లు చేస్తున్న సమయంలో కాలికి గాయం అయింది. దాంతో కొన్ని రోజుల పాటు రష్మిక కనీసం నడవలేక పోయింది. ఛావా సినిమా ప్రమోషన్స్‌కి తన అవసరం ఉండటంతో రష్మిక స్టాండ్ పట్టుకుని స్టేజ్ మీద కనిపించింది. ఛావా విడుదలై మంచి విజయాన్ని సొంతం చేసుకున్న తర్వాత కూడా రష్మిక స్టాండ్‌తోనే కనిపించింది. ప్రమోషన్స్‌లో పూర్తిగా స్టాండ్‌తోనే లేదంటే ఎవరైనా హెల్ప్‌తో పాల్గొంది. సల్మాన్ ఖాన్‌తో సికిందర్ ప్రమోషన్స్‌లోనూ రష్మిక కాలి గాయంతోనే ఇబ్బంది పడుతూ ప్రమోషన్‌లో పాల్గొంది. రష్మిక పూర్తి స్థాయిలో సొంతంగా నడవలేక పోతుంది. ఇంకా కుంటుకుంటూనే నడుస్తున్న వీడియోలు వైరల్ అవుతున్నాయి. ఇటీవల ఒక చిట్‌చాట్‌లో రష్మిక తన కాలి గాయం గురించి స్పందించింది. కాలు గాయం ఇప్పుడిప్పుడే తగ్గుతుంది. పూర్తిగా తగ్గడానికి 9 నెలల సమయం పడుతుందని అన్నారు. అయితే అప్పటి వరకు వెయిట్ చేయాలని అనుకోలేదు. మెల్ల మెల్లగా వర్క్‌లో బిజీ అవుతున్నాను. జాగ్రత్తగా కాలుపై ఎక్కువగా ఒత్తిడి లేకుండా జాగ్రత్తగా షూటింగ్‌లో పాల్గొంటున్నట్లు రష్మిక చెప్పుకొచ్చింది. సికిందర్ సినిమా విడుదల తర్వాత రష్మిక కుబేర, ది గర్ల్ ఫ్రెండ్, రెయిన్ బో సినిమాలతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. కుబేర సినిమా షూటింగ్ పూర్తి కాగా గర్ల్ ఫ్రెండ్ షూటింగ్ చివరి దశలో ఉంది. ఇవి కాకుండా మరికొన్ని సినిమాలు సైతం చర్చల దశలో ఉన్నట్లు సమాచారం అందుతోంది. త్వరలోనే రష్మిక కొత్త సినిమాల ప్రకటన ఉండే అవకాశం ఉంది.



# ఖమ్మంలో వేగంగా వీరమల్లు..ఏప్రిల్ నుంచి జనాల్లోనే!



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కథానాయకుడిగా జ్యోతి కృష్ణ దర్శకత్వంలో 'హరిహర వీరమల్లు' తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే షూటింగ్ తుది అంకానికి చేరుకుంది. ప్రధానంగా పవన్ కళ్యాణ్ పై నాలుగు రోజుల షూటింగ్ పెండింగ్ ఉంది. పవన్ డేట్లు ఇస్తే వీలైనంత త్వరగా పూర్తి చేయాలని ఎదురు చూస్తు న్నారు. అయితే చివరి షెడ్యూల్ లో భాగంగా ప్రస్తుతం ఖమ్మంలో శర వేగంగా చితరీకరణ జరుగుతుంది. ఈ షూట్ పూర్తయిన వెంటనే మేకర్స్ ప్రచారం పనులు మొదలు పెడతారని సమాచారం. ఇప్పటికే మే 9న రిలీజ్ తేదీగా ప్రకటించిన సంగతి తెలిసిందే. ఏప్రిల్ లో పవన్ నాలుగు రోజులు డేట్లు ఇస్తే షూటింగ్ సహా అన్ని పనులు పూర్తి మే 9 కల్లా అన్ని పనులు పూర్తి చేస్తారు. అయితే ఆ షూట్ తో సంబంధం లేకుండా ప్రచారం ప్లాన్ చేస్తున్నారు. ఎంపురాన్ పవన్ కళ్యాణ్ కెరీర్ లో ఇదే తొలి పాన్ ఇండియా చిత్రమిది. బహుభాషల్లో రిలీజ్ అవుతుంది. ఈ నేపథ్యంలో హైదరాబాద్ సహా చెన్నై, బెంగుళూరు, ముంబైలో సినిమాని ప్రత్యేకంగా ప్రమోట్ చేయాలి. ఇంకా అవసరం అనుకుంటే దేశంలో పలు పట్టణాల్లోనూ ప్రచారం చేయాల్సి ఉంటుంది. ఇవన్నీ మే 9 లో పు పూర్తి చేయాలంటే వచ్చే నెల నుంచి ప్రచారం కూడా మొదలు పెట్టాలి. అన్నిచోట్లకు పవన్ వెళ్లే పరిస్థితి ఎలాగూ ఉండదు. హైదరాబాద్ లో నిర్వహించే ప్రీ రిలీజ్ ఈవెంట్ కు మాత్రమే హాజరయ్యే అవకాశం ఉంది. మిగతా అన్ని ప్రాంతాల్లో టీమ్ హీరోయిన్లు ఇతర బృందంతా దగ్గరుండి ప్రచారం చేయించాల్సిందే. స్థానికంగా ఉండే హీరోలను అతిథులగా ఆహ్వానించే అవకాశం ఉంటుంది. మరోవైపు సోషల్ మీడియాలో కూడా ప్రచారం చేయాలి. ఇప్పటికే ఆ టీమ్ ను కూడా అలెర్ట్ చేసినట్లు సమాచారం.



# డీఈవోతో టిడిపి ఇన్చార్జ్ సమీక్ష సమావేశం

హాజరైన నాలుగు మండలాల ఎంఈఓ లు



మంత్రాలయం(విజయ సారథి):మంత్రాలయం నియోజకవర్గం పరిధిలోని మంత్రాలయం, పెద్దకడబూరు, కోసిగి, కౌతాళం మండలాలలో గల పాఠశాలల్లో వచ్చే విద్యా సంవత్సరానికి మౌలిక వసతులు, ఉపాధ్యాయుల కొరత, తదితర అంశాలపై టీడీపీ ఇన్‌ఛార్జ్ రాఘవేంద్ర రెడ్డి ఆయన క్యాంపు కార్యాలయంలో డీఈవో, ఎంఈవోలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. రాఘవేంద్ర రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని, పాఠశాల భవనాలను శిథిలావస్థలో ఉంటే వాటికి ప్రతిపాదనలు తయారు చేసి మాకు ఇవ్వాలని విద్యాశాఖ అధికారులకు తెలిపారు.

# ఈ సర్వే ను తనిఖీ చేసిన సబ్ కలెక్టర్ మోరియా భరద్వాజ్ మండల అధికారులతో రిసర్వేపై చర్చ



మంత్రాలయం(విజయ సారథి):మంత్రాలయం మండలం చెట్నేహళ్లిలో జరుగుతున్న భూముల రీ సర్వేను ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ శుక్రవారం తనిఖీ చేశారు. రీ సర్వే సంబంధించిన అంశాలపై గ్రామ సచివాలయంలోని సర్వేయర్లు, పంచాయతీ సెక్రటరీలు, డిజిటల్ అసిస్టెంట్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం భూముల రీసర్వేపై గ్రామ ప్రజల అభిప్రాయాన్ని తెలుసుకున్నారు. రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా రీ సర్వేను పకడ్బందీగా చేపట్టాలని అధికారులకు తెలిపారు.

# ఉపాధి హామీ పథకం పై సామాజిక తనిఖీ

మండలంలోని ఫీల్డ్ అసిస్టెంట్లు హాజరు




మంత్రాలయం(విజయ సారథి):మంత్రాలయం మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం సంబంధించి 18వ విడత సామాజిక తనిఖీ జరిగింది. ఉపాధి హామీ పథకానికి సంబంధించిన రికార్డులను సక్రమంగా నిర్వహించాలని అధికారులు రామయ్య, మాధవిలత, లోకేశ్వరరావు మండల ఎంపీడీవో రాధా అన్నారు. క్షేత్రస్థాయి సిబ్బంది, టెక్నికల్ అసిస్టెంట్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే తగిన చర్యలు తీసుకుంటామన్నారు. విధి నిర్వహణలో అలసత్వం వద్దని సూచించారు.

# సర్వేంద్రియ నయనం ప్రధానం

బర్కత్ ఆప్టికల్స్ ప్రభుదాసు ఔదార్యం...

తిరుపతి(విజయ సారథి):స్థానిక చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థలో విద్యనభ్యసిస్తున్న చిన్నారి గాయత్రి కి కంటిచూపు సరిగా కనబడలేదు తలనొప్పిగా ఉందని చెప్పడంతో స్థానిక భరకత్ ఆప్టీకల్స్ అధినేత ప్రభుదాసు అన్ని పరీక్షలు నిర్వహించి చిన్నారి గాయత్రి కి దృష్టిలోపం ఉందని కనుగొని ఉచితముగా కంటి అద్దములు అందజేయడం జరిగినది.ఈ



సందర్భంగా సంస్థ అడ్మిన్ డైరెక్టర్ డాక్టర్ జి వి ఎస్ బాబు జనరల్ సెక్రటరీ కవితా రాణి బర్కత్ ఆప్టికల్స్ అధినేత ప్రభుదాస్ కి ధన్యవాదములు తెలియజేయడం జరిగినది. అదేవిధంగా తమ సంస్థ యొక్క సర్వతోముఖాభివృద్ధి కి సహకరిస్తూ అన్ని విధాలుగా ఆదరిస్తూ ఆలంబనగా నిలుస్తూ మాతో నడుస్తున్న విధాత ళ్లాంటి దాతలు అందరికీ మిత్రులకు శ్రేయోభిలాషులకు మరియు ప్రత్యేకం గా పాత్రికేయులకు మనఃపూర్వక కృతజ్ఞతాభినందనలు తెలియజేశారు.

# "ఇటుక భట్టీల పొగలో కరిగిపోతున్న రైతుల కలలు'

'ఖమ్మం జిల్లా పాలంపల్లిలో పంట పొలాలపై విష వాయువుల దాడి



సింగరేణి(విజయ సారథి):ఖమ్మం జిల్లాలోని సింగరేణి మండల పొలంపల్లి గ్రామం పరిసరాల్లో ఇటుక భట్టీల అక్రమ రాజ్యం విస్తరిస్తోంది. పర్యావరణ పరిరక్షణ చట్టాలను బేఖాతరు చేస్తూ ఇటుక వ్యాపారులు అమాయక రైతుల జీవితాలతో ఆటలాడ్తున్నారు."అక్రమ వ్యాపారుల రెచ్చిపోతున్న అరాచకం"ఇటుక భట్టీల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరి అయినా, నిబంధనలను తుంగలో తొక్కుతూ వ్యాపారులు పొలాల మధ్యే భట్టీలను నిర్మిస్తున్నారు. ఇటుకలను కాల్చే ప్రక్రియలో వెలువడే విషపూరిత పొగ, ధూళి, వాయువుల ధాటికి రైతుల పంటలు పూర్తిగా నాశనవవుతున్నా యి."మా బతుకు పొగలో కలిసిపోతోంది!""ఎన్ని రాత్రుళ్లు కష్టపడి పంట సాగు చేసినా చివరికి మేం మిగిల్చేది బూడిదే. పంటలు కోయక ముందే పొగతో ఎండిపోతున్నాయి. రుణాల బాధ, ఆకలి తిప్పలతో బతకలేక మేము అల్లాడిపోతున్నాం..." అంటూ రైతులు కన్నీటి గాధ చెబుతున్నారు."అధికారుల మౌనం ? కుట్రలో భాగమా?"రైతులు ఎన్నిసార్లు అధికారులను ఆశ్రయించినా, ఇప్పటికీ ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం స్థానికులలో తీవ్ర ఆగ్రహానికి కారణమైంది."మా బాధను పట్టించుకోకపోతే... ఆందోళనే మా మార్గం!"ఇటుక వ్యాపారుల దందాను వెంటనే అరికట్టాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు."పచ్చటి పొలాలు బూడిద కమ్మేసినా ప్రభుత్వం ఎందుకు మౌనంగా ఉంది?" అంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# అటల్ పెన్షన్ యోజన( ఏ పీ వై)

కర్నూలు(విజయ సారథి): నగరంలోని సురాజ్ గ్రాండ్ హోటల్ నందు శుక్రవారం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సౌజన్యంతో, సొసైటీ ఫర్ రూరల్ ఎకో డెవలప్మెంట్ వారి ఆధ్వర్యంలో, డిపాజిటర్ల విద్య అవగాహన కార్యక్రమం ఫండ్ స్కీమ్ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సౌజన్యంతో సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సమస్థ అధ్యక్షులు దామోదర్ రెడ్డి, ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ ,టీ.వీ .ప్రశాంత్ కుమార్; ఎఫ్ ఎల్ సి కౌన్సిలర్ ,కె ఆర్ లక్ష్మన్న, రిసోర్స్ పర్సన్ కొమ్ముపాలెం శ్రీనివాస్ మరియు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు... బ్యాంకు మేనేజర్ మాట్లాడుతూ పొదుపు, వాటి ప్రాధాన్యత, ఇన్సూరెన్స్లు వాటి యొక్క అవసరాలు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన పథకాలను,



ఎలా పొందాలి బ్యాంక్ ఖాతాలు ఎన్ని రకాలు ఉంటాయి ,బ్యాలెన్స్ బదిలీ కార్డు, తక్కువ వడ్డీ కార్డు ,క్యాష్ బ్యాక్ కార్డు ,బిజినెస్ కార్డు, ప్రిపేర్డ్ కార్డు, క్రెడిట్ కార్డు, ఎన్నో సౌలభ్యాన్ని బ్యాంకులు కలిగి ఉన్నాయని. రిజర్వ్ బ్యాంక్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న గుర్తింపు పొందిన బ్యాంకుల్లోనే మీ డబ్బులు దాచుకోవాలని ,ఆర్థిక అభివృద్ధి కోసం బ్యాంకులను ఉపయోగించుకోవాలని తెలిపారు,. ప్రధానంగా అటల్ పెన్షన్ యోజన పింఛన్ పథకాన్ని ఖాతాదారులు తెలుసుకున్నారు, సమస్థ అధ్యక్షులు దామోదర్ రెడ్డి మాట్లాడుతూ ,ఖాతాదారులు డిపాజిట్ల సరైన నామీ లేకపోవడం, పది సంవత్సరాలు కూడా ఖాతాను పట్టించుకోకపోవడం ,అన్ క్లైమేడ్ డిపాజిట్ రిజర్వ్ బ్యాంక్ దగ్గర కోట్ల రూపాయలు ఉన్నాయని ,వాటిని తిరిగి పొందడానికే డిపాజిట్లో విద్య అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు .రిసోర్స్ పర్సన్ కొమ్ము పాలెం శ్రీనివాస్ ,కె .ఆర్. లక్ష్మన్న ,వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ఎలా ఉపయోగించుకోవాలి ,పొదుపును ఎలా చేయాలి, కోరికలు ,అవసరాలు, అనవసరాలు ,గుర్తించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ,అటల్ పెన్షన్ యోజన ఇది జాతీయ పింఛన్ వ్యవస్థ క్రింద ఉన్న పింఛన్ పథకం .18 నుంచి 40 ఏళ్ల వయసు వారు ఎవరికైనా ఈ పథకంలో( ఏపీ వై) చేరి కనీస పింఛన్ను నెలకు ?1000 నుండి 5000 రూపాయల వరకు 60, పూర్తి అయినప్పటి నుండ నిండినప్పటి నుంచి పొందవచ్చు, మీకు బ్యాంకు ఖాతా ఉంటే, దాని ద్వారా ప్రారంభించవచ్చు ,మీ స్తోమతను బట్టి 42 రూపాయల నుండి 216 రూపాయల వరకు నిర్ణయించుకోవచ్చు, ఇది సొంత పింఛన్ ,వీటితోపాటు ప్రభుత్వ పింఛన్ కూడా పొందవచ్చు, ఆ వయసులో ఆర్థిక వెసులుబాటుకు ఈ పథకం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, ఖాతాదారులకు తెలియజేశారు .ఇన్సూరెన్స్ పథకాల గురించి పోస్ట్ ఆఫీస్ ,రైల్వే ,అకౌంట్ ఇన్సూరెన్స్ పథకాలను ఖాతాదారులకు తెలియజేశారు

# పాస్టర్ డాక్టర్ ప్రవీణ్ పగడాల మృతి పై సంతాపం తెలియజేస్తూ సమగ్ర దర్యాప్తు చేయవలసిందిగా వినతి పత్రం అందజేత

శ్రీకాకుళం(విజయ సారథి):క్రిస్టియన్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం, క్రిస్టియన్ సెక్యూర్ సర్వీసెస్ , ఇండియన్ దళిత క్రిస్టియన్ రైట్స్ ,హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా సంయుక్తంగా శుక్రవారం ఫోర్మెన్ అహ్మద్ ఖాన్ ,జిల్లా జాయింట్ కలెక్టర్ అడిషనల్ మెజిస్ట్రేట్ ని మర్యాదపూర్వకంగా కలుసుకొని రాష్ట్రంలో 24 వ తారీఖున పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి ,ఆయన మరణం యావత్తు తెలుగు రాష్ట్రాల యొక్క హృదయాలను చాలా గాయపరిచి ందని దేవుని యొక్క ప్రేమ ,శాంతి ,దయ క్రియాత్మకంగా అనేక కార్యాలలో తెలియజేస్తు న్నటువంటి ప్రవీణ్ గారు ఇలాంటి అకాల మృత్యువు చెందడం వారి యొక్క మరణానికి అనేక రకాలైన కోణాలలో అనుమానాలు వ్యక్తపరుస్తున్నాము ఈ నేపథ్యంలో సమగ్ర దర్యాప్తు ప్రభుత్వం తీసుకొని తగు న్యాయం చేయవల సిందిగా రాష్ట్రంలో క్రైస్తవ మైనారిటీలకు భద్రత రక్షణ కల్పించవలసిందిగా కోరుతూ మెయిల్ ద్వారా ఈ మెయిల్ ద్వారా వాట్సప్ ద్వారా గౌరవ మైనారిటీ కమిషన్ వారికి నేషనల్ మైనారిటీ కమిషన్ వారికి ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి గారికి ఆంధ్రప్రదేశ్ హోమ్ మినిస్టర్ వారికి జిల్లా సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ వారికి వినతి పత్రాలు అధ్యక్షులు




రెవరెండ్ జి శామ్యూల్ అరుణ్ కుమార్ , సి ఎస్ ఎస్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ బిషప్ బింకం బర్నబాస్ ప్రధాన కార్యదర్శి ఓంపూర్ రమేష్ ,ప్రచార కార్యదర్శి ఇమ్మానుయేల్ గౌరవ అధ్యక్షులు ఏదా సామ్యూల్ జాను, పేతురు ,ఆనంద పాల్, షడ్రక్, అసిర్ కుమార్, అహరోన్ రాజ్ గౌతమ్ మొదలగు వారు పాల్గొన్నారు.

# ప్రొద్దుటూరులో టెన్షన్ టెన్షన్

కడప గోపవరం ఉప సర్పంచ్ ఎన్నిక విషయంలో శుక్రవారం ప్రొద్దుటూరులో ఉద్రిక్తత నెలకొంది. ప్రొద్దుటూరులో వైసిపి, టిడిపి నేతలు హౌస్ అరెస్టు అయ్యారు. గోపవరం ఉప సర్పంచ్ ఎన్నిక సందర్భంగా పోలీసులు చర్యలు తీసుకున్నారు. రెండవ రోజు ఉపసర్పంచ్ ఎన్నిక సజావుగా జరిగేందుకే ఈ చర్యలు అని పోలీసులు అంటున్నారు. ఉప సర్పంచ్ ఎన్నిక సందర్భంగా గురువారం చోటు చేసుకున్న సంఘటనల నేపథ్యంలో మూడంచల భద్రత ఏర్పాటుచేసారు. గోపవరం పంచాయతీలో 20 మంది వార్డు మెంబర్లు వున్నారు. తమ వద్ద 13 మంది వార్డు మెంబర్లు ఉన్నారని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చెబుతోంది. ఉప సర్పంచ్ అభ్యర్థిగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున రాఘవరెడ్డి బరిలో వున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని విభేదించి టిడిపిలో ఐదు మంది వార్డు మెంబర్లు చేరారు.

# నరసింహ యాదవ్ ప్రమాణ స్వీకార మహోత్సవానికి భారీగా తరలిరండి శంకర్ యాదవ్




తిరుపతి(విజయ సారథి):యాదవ కార్పొరేషన్ కు తిరుపతి టిడిపి బిసి నాయకులు మాజీ తుడా చైర్మన్ జి నరసింహ యాదవ్ రాష్ట్ర చైర్మన్ గా ఏప్రిల్ 2వ తేదీన విజయవాడలో జరుగు ప్రమాణ స్వీకారం మహోత్సవానికి పార్టీ నాయకులు కార్యకర్తలు బీసీ కుల సంఘ నాయకులు భారీగా తరలిరావాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి జగన్నాథం పిలుపునిచ్చారు.గురువారం స్థానిక మన తిరుపతి ప్రెస్ క్లబ్ విలేకరుల సమావేశంలో తిరుపతి టిడిపి బీసీ నాయకులతో కలిసి ఆయన మాట్లాడుతూ విజయవాడలో తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఏప్రిల్ రెండవ తేదీన ఉదయం 9 గంటలకు యాదవ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ గా గొల్ల నరసింహ యాదవ్ ప్రమాణ స్వీకారోత్సవం కు బీసీ నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీగా తరలిరావాలని రజక సంఘం, గాండ్ల సంఘం, యాదవ సంఘం,నాయి బ్రాహ్మణ సంఘం, మత్స్యకారుల సంఘం, వడ్డెర సంఘం, వన్నెకుల క్షత్రియ సంఘం, పట్టు శాలి సంఘం, శాలివాహన సంఘ నాయకులు హాజరు కావాలని బీసీ కార్పొరేషన్ లో రాష్ట్రంలో ఉన్నతమైన చైర్మన్ పదవిని మన తిరుపతి నాయకులు నరసింహ యాదవ్ కు రావడం మనకందరికీ ఆనందంగా ఉందని కనుక తిరుపతి జిల్లా నుంచి భారీగా తరలి వెళ్దామని పిలుపునిచ్చారు . తిరుపతి నుండి భారీగా బీసీ కుల సంఘ నాయకులు పెద్దఎత్తున తరలిరావాలని టిడిపి నాయకులు మరియు జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి .జగన్నాథం పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో శంకర్ యాదవ్ శంకర్ యాదవ్ రాష్ట్ర యువత సంఘం అధ్యక్షులు,కోనంగి శ్రీ రాములు వడ్డెర సంఘం సాధికార కమిటీ తిరుపతి జిల్లా అధ్యక్షులు, పొన్నా రవికుమార్ కుమ్మరుల అభివృద్ధి సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షులు,నాగేశ్వరరావునగర బీసీ కార్యదర్శి, సుబ్రహ్మణ్యం అలాగే జ్యోతి కుమార్, పట్టు సారీ సంఘం నాయకులు వంశీకృష్ణ పాండు పద్మశాలి తిరుపతిలో కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గుడ్ ఫ్రైడే సందర్భంగా ఉపవాసం ఉన్న క్రైస్తవులకు అన్నదానం



మంత్రాలయం(విజయ సారథి):మంత్రాలయం టౌన్ లో గుడ్ ఫ్రైడే సందర్భంగా శుక్రవారం సి.యస్.ఐ క్రైస్తవ సంఘం లో ఉపవాసం ఉంటున్న క్రైస్తవులకు అన్నదానం చేసిన టిడిపి జిల్లా అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి సోదరుడు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి మండల కన్వీనర్ పన్నాగా వెంకటేశప్ప స్వామి అధ్వర్యంలో వారు అన్నదానం చేశారు అనంతరం వారు మాట్లాడుతూ నలబై రోజులు ఏసుక్రీస్తు ను అనేక ఇబ్బందులు పెడుతు గుడ్ ఫ్రైడే రోజున ఏసుక్రీస్తు ను శిలువ పై వేలడా దీసి అనేక ఇబ్బందులు పెడుతున్న సమయంలో దేశవ్యాప్తంగా ఉన్న క్రైస్తవులు ప్రతి శుక్రవారం ఉపవాసం ఉంటున్న క్రైస్తవులకు మంత్రాలయం టౌన్ లో సి.యస్.ఐ చర్చ లో అన్నదానం చేయడం చాలా సంతోషంగా ఉంది అని వారు అన్నారు అనంతరం స్థానిక చర్చి పాస్టర్ ప్రత్యేక ప్రార్థనలు చేసి ఆశిర్వందించారు ఈ కార్యక్రమంలో తెలుగు యువత జిల్లా మీడియా కోఆర్డినేటర్ విజయ రామిరెడ్డి, బిసి సెల్ జిల్లా కార్యదర్శి వట్టేప్ప నరసింహులు, రామకృష్ణ, యస్ సి సెల్ జిల్లా కార్యదర్శి యోబు, హనుమంతు తదితరులు పాల్గొన్నారు

# రంజాన్ తోఫా కిట్లు పంపిణీ చేసిన మంత్రి టీజీ భరత్

కర్నూలు(విజయ సారథి):కర్నూలు నగరంలోని మహమ్మదీయ వక్ఫ్ కాంప్లెక్స్ కేర్ టేకర్ కమిటీ ఆధ్వర్యంలో రంజాన్ తోఫా కిట్లు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వంద మందికి రంజాన్ తోఫా కిట్లను అందించారు. ఈ సందర్భంగా టీజీ భరత్ మాట్లాడుతూ మహమ్మదీయ వక్ఫ్ కాంప్లెక్స్ కేర్ కమిటీ ఆధ్వర్యంలో ఎన్నో మంచి కార్యక్రమాలు చేస్తున్న కమిటీ సభ్యులను అభినందించారు. మంచి చేసేవాళ్లను ప్రజలు ప్రోత్సహిస్తే మరిన్ని మంచి కార్యక్రమాలు చేసేందుకు అవకాశం ఉంటుందన్నారు. మంచి చేసేది ఎవరో ప్రజలు గ్రహించాలని ఆయన కోరారు. తమ ప్రభుత్వ హయాంలో కర్నూలు జిల్లాకు ఎన్నో పరిశ్రమలు వస్తాయని.. యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని మంత్రి చెప్పారు. దేశంలోనే మంచి విద్యా వ్యవస్థ ఆంధ్రప్రదేశ్లో ఉండేలా చేసేందుకు మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు ఇబ్రహీం, రబ్బాని, మహబూబ్, మునాఫ్, రమీజ్, తదితరులు పాల్గొన్నారు.



PRINTED, EDITED, PUBLISHED AND OWNED BY P.VENKATESWARLU, PRINTED AT PRAVEEN OFFSET PRINTERS, OLD BUSTAND, KURNOOL-518001 AP, PUBLISHED FROM HO.NO.45/403- 10, BHAGATSING NAGAR, KURNOOL AP, Cell : 9700370499, Email : vijayasarathi2010@gmail.com